

# హజ్రత్ ఇమామ్ మహ్దీ

## అలైహిస్సలాం

## సత్యము

## (సూర్య, చంద్ర గ్రహణ సంకేతముల ఆధారముగా)


ఉపన్యాసము

హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్ గారు

మాజీ ప్రొఫెసర్ ఖగోళ శాస్త్రము ఉస్మానియా

విశ్వవిద్యాలయము హైద్రాబాద్




بسم الله الرحمن الرحیم

# హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం సత్యము

## (సూర్య, చంద్ర గ్రహణ సంకేతముల ఆధారముగా)

☼

**ఉపన్యాసము**

హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్

ప్రొఫెసర్ ఖగోళ శాస్త్రము ఉస్మానియా విశ్వవిద్యాలయము హైద్రాబాద్

☼

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☼

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

Hadhrat Imam Mahdi Alaihissalam Satyamu
(Surya Chandra Gahanamula sanketamula Aadharamuga)
(Telugu)
(Sadaqat Hadhrat Maseeh Moud Alaihissalam
az rue Nishanaat Suraj Grahn, Chand Grahn)
(Urdu)
By
Hafiz Dr. Saleh Muhammad Alladin
Prof: Stronomy department in Osmania University Hyd.

Telugu Translation
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2016
Copies : 1500
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ISBN: 978-93-83882-77-9

ఇతర వివరాలకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

# విషయ సూచిక

| క్ర.సం | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1 | ముందు మాట | IV |
| 2 | రచయిత పరిచయం | VI |
| 3 | హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం కాలంలో సూర్య, చంద్ర గ్రహణము గురించి భవిష్యవాణి. | 1 |
| 4 | సూర్య, చంద్ర గ్రహణము ప్రకృతి చట్ట ఆధారముగా | 7 |
| 5 | హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమనము గురించి భవిష్యవాణి పూర్తి అగుట | 12 |
| 6 | 1311 హిజ్రి సం॥ రమజాన్ గ్రహణముల ప్రత్యేకతలు | 15 |
| 7 | భవిష్యవాణి పూర్తి అయినందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున శుభాకాంక్షలు | 21 |
| 8 | క్రీ.శ.1895 (1312 హిజ్రి) లో రెండవ సారి రమజాన్‌లో గ్రహణము | 24 |
| 9 | హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన ప్రకటన | 29 |
| 10 | اِنَّ لِمَهْدِيِّنَا అను పదములలో అంహజ్రత్ సల్లం ఆప్యాయత | 30 |
| 11 | హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రమాణపూర్వక ప్రకటనలు | 34 |

# ముందు మాట

మన ప్రియతమ నాయకులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణి ఇట్లు చేసియుండిరి. తుది కాలములో ప్రపంచ మార్గదర్శనము కొరకు హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరింతురు. వారి ప్రకటన సందర్భమున సూర్య, చంద్ర గ్రహణము రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో సంభవించుట వారి సత్యమునకు నిదర్శనమగును.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మహ్ది మాహూద్ అలైహిస్సలాం క్రీ.శ. 1891లో మహ్ది, మసీహ్ నని ప్రకటించుకొనిరి. ముస్లిం విద్యావంతులు వారిని నిరాకరించి ఇట్లనిరి. మహ్ది అలైహిస్సలాం కొరకు సూర్య, చంద్ర గ్రహణ భవిష్యవాణి గలదు. అది మీ పట్ల పూర్తి కాలేదు. కనుక మీరెలా మహ్ది కాగలరు ? అల్లాహ్ కృపానుసారము వారి ప్రకటన అనంతరం క్రీ.శ. 1894లో పవిత్ర రమజాన్ మాసములో సూర్య, చంద్ర గ్రహణము నిర్ణీత తేదీలలో సంభవించెను. క్రీ.శ. 1895లో ఇదే గ్రహణము రెండవ సారి అమెరికాలో కూడ సంభవించినది. హజ్రత్ మహ్దీ అలైహిస్సలాం ఈ సంకేతమును తమ పుస్తకము నూరుల్ హఖ్ ద్వితీయ భాగము, తుహ్ఫా గోల్డవియా పుట 29లో ప్రస్తావించినారు. ఇంకను పద్యములో ఇట్లనిరి.

آسماں میرے لئے تونے بنایا ایک گواہ چاند اور سورج ہوئے میرے لئے تاریک و تار

(ఆకాశమును నా కొరకు నీవు సాక్ష్యముగా చేసితివి. చంద్రుడు,
సూర్యడు నా కొరకు చీకటి మయమయ్యెను.)

ప్రచురించబడుచున్న ఈ పుస్తకములో ఈ భవిష్యవాణిని విపులముగా చర్చించనైనది. ఉస్మానియా విశ్వవిద్యాలయము హైద్రాబాద్ ఖగోళ శాస్త్ర ప్రొఫెసర్ అయిన గౌ॥ డా॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్ సికంద్రాబాద్ అధ్యక్షులు గారు ఎంతో కష్టపడి, పరిశోధించి ఈ వ్యాసమును సిద్ధము చేసి జల్సా సాలానా ఖాదియాన్‌లో 29 డిసెంబర్ 1987 తేదీన ప్రసంగించినారు.

దీనిని గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ ఖాదియాన్ గారు అనువదించగా రివ్యూ కమిటి ఆధ్వర్యములో గౌ॥ సిరాజ్ అహ్మద్ అమీర్ జిల్లా కృష్ణ, ముహమ్మద్ అయ్యూబ్ ఖాన్ వరంగల్ గార్లు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేసిరి. అల్లాహ్ వీరందరికి సత్ఫలితములు నొసంగుగాక! అల్లాహ్ ఈ పుస్తకమును ప్రజల మార్గదర్శనమునకు కారణము చేయుగాక! ఆమీన్.

ఇట్లు

**హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్**

**నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్**

# రచయిత పరిచయం

## డా॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్ గారు

## ఖగోళ శాస్త్ర మాజీ విభాగాధ్యక్షులు ఉస్మానియా యూనివర్సిటీ

## మాజీ అధ్యక్షులు సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

(క్రీ.శ. 1931 - 2011)

వీరు 3 మార్చి 1931 తేదీన సికింద్రబాద్ (తెలంగాణ) లో జన్మించిరి. వారి తండ్రి పేరు అలీ ముహమ్మద్ అల్లాదీన్ కాగా తల్లి పేరు ఫైజున్నిసా. 1948 లో Senior Cambridge St. Patrick's High school Secunderabad నుండి 10వ తరగతిలో ఉత్తీర్ణులై, 1953లో నిజామ్ కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి B.Sc.Physicsలో పట్టా పొందిరి. 1955 లో ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి M.Sc.Physics చేసిన అనంతరం Yerkers Observatory University of Chicago U.S.A. నుండి 1959-1963 మధ్య Astronomy and Astrophysics లో PH.D. చేసిరి.

అహ్మదియ్య జమాఅత్‌లో గొప్ప విద్యావంతులైన గౌ॥ అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కూతురు ఫర్‌హత్ అఖ్తర్ గారితో వీరి వివాహమైనది.

వీరి తాత అబ్దుల్లాహ్ అల్లాదీన్ గారు 5 ఏప్రిల్ 1915 తేదీన అహ్మదియ్యత్‌లో చేరిరి. ఒక సారి వారికి అహ్మదియ్య జమాఅత్ మాసపత్రిక 'రివ్యూ ఆఫ్ రిలీజియన్స్' లభించినది. అందులో 'ఇస్లాం తత్వజ్ఞానం' అను పుస్తకము గురించి ప్రకటన యుండెను. కనుక వారు దానిని తెప్పించుకొని చదివిరి. అందులో అల్లాహ్ తాలా ప్రార్థనలను వినును, సమాధానమిచ్చునని వ్రాసి యుండెను. వాస్తవానికి ఈ కాలములో అల్లాహ్ తాలా సమాధానమిచ్చునని ఎవరు విశ్వసించరు. కనుక వారు దీనిని నిర్ధారించు కొనుటకు 'మరణించిన నా తండ్రి గారి స్థితి ఎట్లున్నదో తెలుపగలవని' అల్లాహ్ తాలాతో దుఆ చేసిరి. ఒకట్రెండు రోజుల తరువాత వారికి స్వప్నములో వారి తండ్రి కనిపించి నేను సంతోషముగా యున్నానని తెలుపుచు వారికి ఒక ఉంగురము చూపిరి. దానిపై నున్న రెండు రాళ్లు

ప్రకాశించుచుండగా రెండు రాళ్లు మసకబారినవి. అహ్మదియ్య జమాఅత్‌లో చేరిన తరువాత నాలుగు రాళ్లు అనగా వారి నలుగురు కుమారులు, వారి స్థితి నాకు తెలుపబడెనని నేను అర్థము చేసుకొంటిననిరి.

ఆ తరువాత అబ్దుల్లాహ్ అల్లాదీన్ గారు అహ్మదియ్య జమాఅత్ లిటరేచర్ ప్రచురించి ప్రపంచవ్యాప్తముగా పంపించుటకు 'అన్జుమన్ తరఖ్ఖి ఇస్లాం' పేరున ఒక శాఖ స్థాపించి వివిధ భాషలలో లక్షలాది రూపాయల లిటరేచర్ ప్రచురించి ఉచితముగా దేశ విదేశాలలో అవసరమున్న ప్రతి వ్యక్తికి పంపించేవారు.

అకాడమిక్ విద్యాభ్యాసంతో పాటు 1941లో పవిత్ర ఖుర్ఆన్‌ను కంఠస్తం చేయడం మొదలు పెట్టి, 1955లో పూర్తి చేసిరి. అనేక సంవత్సరాల వరకు వారు సికింద్రాబాద్‌లో అహ్మదియ్య జమాఅత్ అధ్యక్షులుగా సేవలందించడమే కాక 1990 నుండి 1995 వరకు ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త రాష్ట్ర అధ్యక్షులుగా కూడ సేవలందించు అనుగ్రహము పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్య నిదర్శనముగా వెలువడిన గొప్ప సంకేతము సూర్య, చంద్ర గ్రహణము గురించి వారు లోతైన పరిశోధన చేసిరి. వారితో పాటు ప్రొఫెసర్ నరసింహా గారు కూడ పాల్గొన్నారు. సూర్య,చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయి వంద సం॥లు గడిచినందున జూబ్లి వేడుకల సందర్భమున మహత్తరమైన వ్యాసము వ్రాసిరి. సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) 1994 సం॥లో వారిని లండన్ పిలిపించిరి. వార్షిక సభ ఇంగ్లాండ్ సందర్భమున సూర్య, చంద్ర గ్రహణముపై ఎంతో విలువైన ఉపన్యాసము చేసిరి. అనంతరం ఈ సంకేతము గురించి ఎవరైనా ఏదైనా క్రొత్త విమర్శ చేసినచో వారు ఆ విమర్శకు నిదర్శనములతో సమాధానమిచ్చేవారు. 2007వ సం॥లో హజ్రత్ మిర్జా వసీమ్ అహ్మద్ భారత ప్రధాన కార్యదర్శి గారి మరణం తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ వారిని సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ అధ్యక్షులుగా నియమించిరి.

పదవ తరగతి పరీక్షలు వచ్చినప్పుడు వారు అనారోగ్యానికి గురైరి.

అప్పుడు పరీక్ష తరువాత వ్రాయమని కుటుంబ సభ్యులు తెలుపగా లేదు నేనిప్పుడే పరీక్షలు వ్రాయుదునని నిర్ణీత సమయములోనే పరీక్షలు వ్రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులైరి. వారిట్లు తెలిపిరి. ఎమ్.ఎస్.సి. చదువుచున్నప్పుడు ఫిజిక్స్ అధ్యాపకులైన ప్రొ॥ సత్యనారాయణ గారు ఖగోళ శాస్త్రములో ఆసక్తి కలిగియున్నందున నన్ను కూడ ప్రోత్సహించిరి. వారితో నేను వివిధ విషయములు తెలుసుకున్నాను. 1955లో అహ్మదియ్య జమాఅత్ ద్వితీయ ఉత్తరాధికారి హ(జ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ రజియల్లాహు అన్హు గారితో భేటి అయ్యే అవకాశము లభించెను. Ph.D. పూర్తి చేయాలని వారు నాకు సూచించిరి. నేను Ph.D.లో ఉత్తీర్ణుడగుతానని కూడ వారొక స్వప్నములో చూసిరి. తరువాత నేను ప్రభుత్వము తరపున ఖగోళ శాస్త్రములో Ph.D. చేయడానికి అమెరికా పంపబడితిని. వాస్తవానికి సైన్స్ విద్యాభ్యాసం చేయాలని హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) జమాఅత్ యువకులకు పిలుపునిచ్చిరి. ఆ పిలుపు తరువాతనే వీరికి సైన్స్ విద్యాభ్యాసంలో ఆసక్తి కలిగెను. ఇందుకు వారెంతో కష్టపడి చదివిరి. తుదకు అల్లాహ్ తాలా వారిని సఫలము చేసెను.

హ(జ్రత్ యాఖూబ్ అలీ ఇర్ఫానీ రజియల్లాహు తాలా అన్హు గారు తార్నాక సికింద్రాబాద్ లో నివాసమున్నప్పుడు పవిత్ర ఖుర్ఆన్ పాఠము చెప్పేవారు. అందులో ఎంతో లోతైన విషయములను తెలుపేవారు. ఇంత లోతైన విషయములు ఎవరికి అర్థమగునని వారిని ప్రశ్నించగా నేను సాలిహ్ ముహమ్మద్ కొరకు పవిత్ర ఖుర్ఆన్ పాఠము చెప్పుచున్నానని సమాధానమిచ్చేవారు.

ఒక సారి హ(జ్రత్ యాఖూబ్ అలీ ఇర్ఫానీ (రజి) ఇంటికి సాలిహ్ ముహమ్మద్ గారు వెళ్లగా తమ సత్యస్వప్నము వినిపించిరి. నేను హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ ను నా స్వప్నములో చూచినాను. మీరిప్పుడు వచ్చినందుకు ఆ సత్యస్వప్నము పూర్తి అయినదని చెప్పిరి. అప్పుడు ఈ విషయము ఎవరికి అర్థము కాలేదు. కాని తరువాత సదర్ అన్జుమన్ అహ్మదియ్య అధ్యక్ష పదవిని అధీష్టించినప్పుడు ఆ సత్యస్వప్న భావము అర్థమైనది. ఎందుకనగా సదర్ అన్జుమన్ అహ్మదియ్య ప్రథమ అధ్యక్షులుగా

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ సేవలందించిరి.

WORLDS EMINENT SCIENTISTS అను పుస్తకములో ప్రపంచము లోని గొప్ప శాస్త్రవేత్తల పేర్లు ప్రచురితమైనవి. ఆ పుస్తకములో 100వ సంఖ్యలో హాఫిజ్ గారి నామము కూడ వ్రాసి యుండెను.

హాఫిజ్ గారు మృతి చెందినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమాలో వారి సద్గుణములను ఇట్లు ప్రస్తావించిరి.

"ఇప్పుడు నేను సంస్థకు చెందిన ఒక విద్యావంతుడు, సజ్జనుని గురించి కూడ ప్రస్తావించదలచితిని. వారు హాఫిజె ఖుర్ఆన్‌గా కూడ యుండిరి, ఖుర్ఆన్‌తో వారికి ప్రత్యేక అనుబంధముండెను. ప్రాపంచిక విద్యలో కూడ వారు పి. హెచ్.డి. చేసిరి. ఖగోళ శాస్త్రములో వారు గొప్ప పేరు సంపాదించిరి. కాని సదా సైన్స్‌ను ఖుర్ఆన్ ప్రకారము చూసేవారు. కొద్ది రోజుల క్రితం వారు మృతి చెందిరి. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ వారి పేరు హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్. వీరు గత 4 సం॥ నుండి అన్జుమన్ అహ్మదియ్యాకు అధ్యక్షులుగా యుండిరి. సదర్ అన్జుమన్ అహ్మదియ్యాకు అధ్యక్షులుగా యుండే కంటే ముందు చాలా సం॥ల నుండి అన్జుమన్ అహ్మదియ్యాలో సభ్యులుగా కూడ యుండిరి. ఉస్మానియా యూనివర్సిటి నుండి వీరు ఫిజిక్స్‌లో ఎమ్.ఎస్.సి. చేసిరి. అనంతరం అమెరికా నుండి ఇస్ట్రానమీ, ఏస్ట్రో ఫిజిక్స్‌లో పి. హెచ్.డి. చేసిరి. 1963 లో Observatory University of Chicago U.S.A. నుండి వారు పి. హెచ్.డి. చేసిరి. విద్యాపరంగా సుమారు వారి 50 వ్యాసములు, పరిశోధన పత్రములు అంతర్జాతీయ పత్రికలలో ప్రచురితమైనవి. భారత దేశ ప్రముఖ అవార్డు మేఘ్నాథ్ సహా ఫర్ థియోరిటికల్ సైన్స్‌లో వారికి 1981లో లభించినది. నేను వారి చరిత్రను చూడగా ఇదే కాక అనేక అవార్డులు వారికి లభించినవి. కాని వినమ్రత అత్యంత స్థాయికి చేరియుండెను. Lunar and Solar Eclipses Dynamics of Galaxies వారికి ఇష్టమైన సబ్జెక్టులు. వీటిలో ఖుర్ఆన్, హదీసుల పరంగా సూర్య, చంద్ర గ్రహణము హజ్రత్ మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం సత్యముగా ప్రస్తావించబడెను. దీని గురించి వారు

వివిధ ప్రదేశములలో ఉపన్యాసములు చేసినారు. ఇక్కడ ఇంగ్లాండ్‌లో కూడ చేసినారు. ఖాదియాన్‌లో కూడ చేసేవారు. 1994-95 సం॥లో స్వర్ణోత్సవాల సందర్భంగా జమాఅత్ అనేక పత్రికలలో వారి వ్యాసములు ప్రచురితమైనవి. 2009 లో కూడ "ఖగోళ శాస్త్ర ఆధారముగా దైవ ఉనికి" అను శీర్షికపై వారే ప్రసంగించిరి. చాలా సారవంతమైన, విద్యాపరమైన ఉపన్యాసమది. వారు తమ సైన్స్ అంశములను ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా పరిష్కరించేవారు. వారు తమ సైన్స్ ఏ అంశమైనను ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా పరిష్కరించేవారు. ఇందులో వారు మంచి నైపుణ్యత కలిగియుండిరి. ఇటు వైపు వారికి సహజ దృష్టి కూడ యుండెను. వివిధ విశ్వవిద్యాలయముల పరిశోధన స్కాలర్స్, పరిశోధన ఫెలోగా కూడ యుండిరి. ఇదొక సుదీర్ఘ పట్టిక. చెప్పడం అసాధ్యము. American, Great Minds of the 21st Century, Biographical Instittute Raleigh U.S.A. 2003 కూడ 2003వ సం॥లో అవార్డు కూడ బహుకరించెను. ధార్మికంగా కూడ వారి అనేక సేవలున్నవి. వారు "ఇమామ్ మహ్దీ సత్యమునకు రెండు గొప్ప చిహ్నములు – సూర్య, చంద్ర గ్రహణము", "సూర్య, చంద్ర గ్రహణ చిహ్న రూపంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యము", "సూర్య గ్రహణ, చంద్ర గ్రహణ సంకేతములు", "మన దేవుడు" ను రచించిరి.

The Dynamics of Coliding Galaxies. The Dynamics of Stallers, System, The Goal of the Man and the Way to Reach it. Views of Scientists on the Existance of God. వంటి పుస్తకములను కూడ వారు రచించిరి. వివిధ స్థాయిలో వారు జమాఅత్ సేవలు చేసిరి. అనేక సం॥లు రాష్ట్రాధ్యక్షులుగా యుండిరి. కార్యదర్శిగా కూడ యుండిరి. సదర్ జమాఅత్‌గా కూడ యుండిరి. సదర్ అన్జుమన్ అహ్మదియ్య సభ్యులుగా కూడ యుండిరి. నేను చెప్పినట్లు విశ్రాంతి పొందిన తరువాత కొంత కాలము క్రితం ఖాదియాన్ వచ్చేసిరి. నేను వారిని సదర్ అన్జుమన్ అహ్మదియ్య అధ్యక్షులుగా నియమించితిని. వారికి అల్లాహ్ తఆలాతో గట్టి సంబంధముండెను. వారి సతీమణి ఇట్లు తెలిపిరి. ఒక సారి వారు పాకిస్తాన్

వచ్చినప్పుడు కరాచీ విమానాశ్రయములో కస్టమ్ ఉద్యోగులు కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులను ఆపుకొనిరి. చాలా ఇబ్బందికర స్థితి ఎదురయ్యెను. సక్రమమైనవే, అక్రమ పని వీరు చేయనే చేయలేరు. కాని కస్టమ్ ఉద్యోగులు ఎలా ఆపుకొంటారో మన దగ్గర ప్రయాణించేవారికి తెలుసు. వారి సతీమణి ఇట్లు తెలిపిరి. కొద్ది సమయములోనే నేను చూడగా హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్ గారు కనిపించలేదు. ఎక్కడికి వెళ్లినారోనని నేను ఆందోళనకు గురైతిని. కొంత సమయము తరువాత తిరిగి రాగా ఎక్కడికి పోయినారని నేను అడిగితిని. అందుకు వారిట్లనిరి. ఈ ఇబ్బందికర స్థితిలో అల్లాహ్ తఆలా మాత్రమే సహాయము చేయగలడని నేను భావించితిని. కనుక నేనొక వైపునకు వెళ్లి రెండు రకాతులు నమాజ్ చదివి వచ్చినాను. ఇక మనము వెళ్దాము, మన వస్తువులు మనకు లభించును. ఎంతో నమ్మకముతో కస్టమ్ సిబ్బంది వద్దకు వెళ్లిరి. ఇంతలోనే కస్టమ్ సిబ్బంది మారిపోయిరి. వారు క్షమాపణ కూడ కోరుచు వారి వస్తువులు వారికి అప్పగించిరి. ఈ స్థితిలో మరొకరున్నచో సిఫారసులను వెతుకును లేదా ఇబ్బందికి గురగును. కాని వీరు కేవలం అల్లాహ్ తఆలా ఆస్థానములో మొకరిల్లిరి. వీరి మరదలు డా॥ నుస్రత్ జహాఁ ఇట్లనిరి. వీరు మౌల్వీ అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి అల్లుడు. నేను ఖాదియాన్ పోయినప్పుడు వారు అనారోగ్యము వలన మస్జిద్‌నకు వెళ్లే పరిస్థితిలో లేకుండిరి. ఇందుకు వారు చాలా బాధ పడేవారు. నేను మస్జిద్ వెళ్లలేను, మీరక్కడికి వెళ్లి నమాజ్ చదువుచున్నారని అనేవారు. నాకు వారిట్లు తెలిపిరి. ఇతర కథనముల ద్వారా కూడ ఈ విషయమును నేను దృవీకరించుకున్నాను. ఇతరులతో కూడ వారు దీనిని ప్రస్తావించినారు. నేను 26 సం॥ల వయసులో యుండగా హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫానీ గారి సేవలో హాజరైనాను. నేను ప్రవేశించగానే వారిట్లనిరి. ఇప్పుడే లేదా నేడే హజ్రత్ హకీమ్ మౌల్వీ నూరుద్దీన్ గారు ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) వచ్చినట్లు నేను స్వప్నములో చూచితిని. వారు (అనగా హాఫిజ్ గారు) హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి కుర్చిలో కుర్చున్నట్లు ఇర్ఫానీ గారు చూచితిరి. ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ వచ్చినారు. వారు కూర్చొనగా వీరిని కుర్చిలో కూర్చబెట్టిరి.

నేనెక్కడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ స్థాయి ఏమిటని నేను భావించినట్లు వారనిరి. ఇలా ఒక విషయము వచ్చి అయిపోయినది. మరల ఇట్లనిరి. వారు ఖాదియాన్ వచ్చిన కొంత కాలము తరువాత సాహిబ్జాదహ్ మిర్జా వసీమ్ అహ్మద్ గారు మృతి చెందగా నేను వారిని సదర్ అన్జుమన్ అహ్మదియ్య అధ్యక్షులుగా నియమించితిని. వారిట్లనిరి. అప్పుడు నేను అహ్మదియ్య చరిత్ర చదవగా సదర్ అన్జుమన్ అహ్మదియ్య మొదటి అధ్యక్షులుగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ యుండిరని నాకు తెలిసినది. ఇర్ఫానీ గారి స్వప్నము ఇలా ఒక సుదీర్ఘ కాలము తరువాత పూర్తి అయినది. పవిత్ర ఖుర్ఆన్‌తో వారికి చాలా ఆసక్తి యుండెను. వారు స్వయముగా చాలా ధైర్యము చేసి కంఠస్తం చేసిరి. పాఠశాల పరీక్షల కొరకు సిద్ధమగుచుండిరి. ఉదయం పరీక్ష యుండెను. పరీక్షకు సిద్ధమగుమని నా తల్లి చెప్పినను నేను పవిత్ర ఖుర్ఆన్‌ను చదువుచుంటిని. దానినే కంఠస్తం చేయుచుంటిని. వారు స్వయముగా ఇంటి వద్దనే పవిత్ర ఖుర్ఆన్‌ను కంఠస్తం చేసిరి. పవిత్ర ఖుర్ఆన్ తీసుకొని తమ గృహములోని పునాది క్రిందికి పోయేవారు. అక్కడ కంఠస్తం చేసేవారు. వారి ఆసక్తిని చూచి వారి తల్లి పవిత్ర ఖుర్ఆన్ కంఠస్తం చేయించుటకు ఒక ఉపధ్యాయున్ని నియమించిరి. ఖిలాఫత్ పట్ల అతి విధేయత కలిగియుండిరి. చాలా త్యాగ స్ఫూర్తి గల వారైరి. ఖాదియాన్ దర్వేషుల పట్ల చాలా అభిమానము పెంచుకొనిరి. నేను చెప్పినట్లు ప్రతి కష్టములో నఫిల్, దుఆలో నిమగ్నమయ్యేవారు. నిస్వార్థ, హానిరహిత, తహజ్జుద్ చదివేవారు, పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను లోలోపల పఠించేవారు. జల్సా సాలానా రోజులలో మస్జిద్ అఖ్సాలో తహజ్జుద్ నమాజ్ చదివించేవారు. ధార్మిక సమావేశములలో కూర్చొనుటను సదా ఇష్టపడేవారు. ప్రపంచముతో ఎలాంటి సంబంధము లేకుండెను.

ఒక మురబ్బి గారు నాకిట్లు వ్రాసిరి. చాలా పాత విషయము. ఒక సారి తమ సమీప బంధువుని వివాహములో పాల్గొనుటకు వచ్చిరి. వారి ప్రాపంచిక స్థాయి, వంశపర సత్కార్యము వలన నికాహ్ మీరు చేయించగలరని వారిని కోరిరి. మీరు మురబ్బీలను గౌరవించరు, జీవిత

సమర్పితులను గౌరవించరా ? అని వారు చాలా అసంతృప్తి వ్యక్తపరచిరి. మురబ్బి గారిక్కడ యుండగా నేనెలా నికాహ్ చదివించగలను. ఇక ముందు ఇలా మాట్లాడినచో నేను వివాహములో పాల్గొనననిరి.

మన ఒక మురబ్బి గారిట్లు వ్రాసిరి. 2008 సం॥లో స్వర్ణోత్సవ సభలో ఖిలాఫత్ ప్రతిజ్ఞ చేయించిన తరువాత వారి పరిస్థితి చాలా వరకు మారిపోయినది. అనుక్షణం ప్రచారము చేయుటకు ఆత్రుత పడేవారు. తన క్రొత్త పాత మిత్రులను మరల సంప్రదించిరి. తన ఇ-మెయిల్ అడ్రస్ ఏర్పరచుకొనిరి. వారికి తెలిసిన శాస్త్రవేత్తలను సంప్రదించిరి. ఖాదియాన్ సందర్శించాలని వారిని ఆహ్వానించిరి. వృద్ధాప్యమును లెక్క చేయకుండా శాస్త్రవేత్తలతో సంప్రదింపులు ఏర్పడుననే ఉద్దేశముతోనే ఢిల్లీలో శాస్త్రవేత్తల సమావేశములో పాల్గొనిరి. వారికి జమాఅత్ లిటరేచర్ అందించి అనేక ఆచార్యుల ఇంటికి వెళ్లి కలిసిరి. ఖాదియాన్‌ను సందర్శించాలని ఆహ్వానించిరి. యు.ఎన్.ఓ. తరపున 2009లో ఖగోళ శాస్త్ర సం॥ను జరుపుకున్నప్పుడు వృద్ధాప్యమును ఖాతరు చేయకుండా బంగళూరునకు వెళ్లి వారి ఎదుట పవిత్ర ఖుర్ఆన్, సైన్స్ అనే శీర్షికన సుదీర్ఘ ఉపన్యాసము చేసిరి. అనంతరం చాలా ఆచార్యులను సంప్రదించిరి.

సూర్య గ్రహణమును ఒక సారి పరిశోధించి విడిచి పెట్టేవారు కాదు. ఎల్లప్పుడు నూతన పరిశోధనలో నిమగ్నమయ్యేవారు. ఈ వ్రాయువారిట్లు వ్రాసిరి. వారికి కంప్యూటర్ నడపడం అంతగా రానందున నాతో సహాకారము తీసుకునేవారు. అన్జుమన్ కార్యముల తరువాత సమయము లభించినచో స్వయముగా మురబ్బి అయిన ఆ ఉద్యోగి వద్దకు వచ్చి క్రొత్త క్రొత్త అంశముల గురించి పరిశోధన చేసేవారు. వారిట్లనేవారు. మనము యువకుల ఒక నూతన టీమ్ సిద్ధము చేయవలెను. వారు ప్రతి నెల నగరము బయట విశాల గ్రామమునకు వెళ్లి క్రొత్త చంద్రున్ని అన్వేషించవలెను. ఒక డాటాబేస్ తయారు చేసి ప్రతి నెల చంద్రుడు ఎప్పుడు ఉదయించెనో వ్రాయవలెను. చంద్రుడు కనులతో ఎప్పుడు కనిపించునో సైన్స్ మనకు చెప్పలేదు. ఈ రికార్డును మనము భద్రపరచినచో అనేక విమర్శలకు సమాధానములు లభించును. ఇది వారొక ఆలోచన.

దీని గురించి వారు ఆలోచించేవారు. కనులతో చంద్రున్ని దర్శించుట చాలా అవసరమని అనేవారు. ముస్లిములు గణితములో సాధించిన ప్రగతికి కారణము చంద్రున్ని దర్శించడమే. పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ అల్లాహ్ తఆలా చంద్ర భ్రమణ గురించి ఇట్లనెను. لِتَعْلَمُوا عَدَدَ السِّنِيْنَ وَالْحِسَابَ యూనుస్:6 (అనగా మీరు సంవత్సరముల గణణ, గణితము నేర్చుకొనుటకు) రాత్రి తరచుగా నక్షత్రములను దర్శించుచు ఇట్లనేవారు. నక్షత్రములతో వచ్చే వెలుతురు మన కనులకు మాత్రమే వెలుతురును అందించడము కాక వాటితో వెలువడే ఒక కాంతి వలన మెదడులను కూడ ప్రకాశింపజేయునని ఫ్రాన్స్‌కు చెందిన ఒక గొప్ప శాస్త్రవేత్త అనేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశము మేరకు ఎల్లప్పుడు భూమ్యాకాశముల పుట్టుక గురించి గ్రహించేవారు, ఉలుల్ అల్బాబ్ వర్గమునకు చెందినవారు.

వారి తాత అహ్మదీ అయిరి. వారు అహ్మదీ అయిన సంఘటన కూడ ఎంతో విచిత్రమైనది. వారిట్లనిరి. నేను వ్యాపారం చేసేవాడిని. ప్రాపంచిక వ్యక్తిని. ధర్మములో ఆసక్తి లేకుండెను. ఒక రోజు రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ పత్రిక నా బల్ల మీద యుండెను. ఇందులో వ్యాపార ప్రకటన ఇవ్వమని కూడ యుండెను. అందులో “ఇస్లాం తత్వజ్ఞానం” పుస్తక ప్రకటన కూడ చూసితిని. పుస్తకమును తెప్పించి చదివినాను. అన్ని అంధకారములు తక్షణమే మటుమాయమైనవి. వారి తాత ఇంకా ఇట్లు చెప్పిరి. అనంతరం నాపై ఎటువంటి విప్లవము వచ్చినదనగా నేను ఉపవాసములు కూడ యుండడం మొదలు పెట్టినాను. అదనపు ఉపవాసములు కూడ యుండడం మొదలు పెట్టినాను. నమాజులు, తహజ్జుద్ వైపు కూడ శ్రద్ధ ఏర్పడినది.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక స్వప్నము చూచిరి. దానికి వారిట్లు అర్థము చెప్పిరి. ఎందుకనగా ఆ సేఠ్ అనగా వారి తాత సంబంధము హ్రజత్ ముఫ్తి సాదిఖ్ (రజి), యాఖూబ్ అలీ ఇర్ఫానీ (రజి), హాఫిజ్ రౌషన్ అలీ (రజి) గార్లతో యుండెను. వారు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి)తో వీరి గురించి ప్రస్తావించిరి. ఈ విధముగా పరిచయముండెను. కనుక హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరింతురు. మహా గొప్ప ఆధ్యాత్మిక ప్రయోజనము, సేవ చేయు

అనుగ్రహము పొందుతురని నేనొక స్వప్నము చూచితిని. ఈ విధముగా వారు దైవానుగ్రహముతో బైఅత్ చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) వీరి తాతను కూడ ప్రస్తావించిరి. ఇది పాత కుటుంబము. దానిని కూడ ప్రస్తావింతును. “వరుసగా సంస్థ సేవ చేయుటలో వీరు దాదాపు ప్రధమ స్థానంలో యున్నారు. వీరి ఆర్థిక స్థితి నాకు తెలుసు, వారి సహాయమును చూచి ప్రజలు భావించేంత గొప్పగా లేదు. కాని అల్లాహ్ తఆలా చాలా పవిత్ర హృదయము ఇచ్చెను. నాకు వారి గురించి ప్రత్యేక గర్వము ఎందుకున్నదనగా వారి వినమ్రత గురించి అల్లాహ్ తఆలా నాకు ముందుగానే సూచించెను. వాస్తవానికి నేను వారిని అప్పటి వరకు చూడను కూడ చూడలేదు. సంస్థ ప్రగతి పట్ల వారెంత వినమ్రులుగా యున్నారనగా వారి త్యాగమును చూచి నాకు ఈర్ష్య కలుగును. దేవుని వరములలో ఒక వరముగా నేను వారిని భావింతును. మన జమాఅత్ ఇతర మిత్రులు, వ్యాపారస్తులు వారిని ఆదర్శముగా తీసుకున్నచో వారి విధముగా వినమ్రత చూపినచో ఎంత బాగుండును.” (అల్ ఫజల్ 29 జనవరి 1926) ఇవి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పదములు.

మౌల్వీ ముహమ్మద్ ఇస్మాయీల్ గారిట్లనిరి. ఆ కాలములో వారి ధన త్యాగము ఎంత యుండునని నేను అంచనా వేసినాను. ఇప్పుడు పైసల ఆచారము గలదు. ఒక్క రూపాయిలో వంద పైసలు. ఆ కాలములో ఆనాలు యుండేవి. 16 అణాలకు ఒక్క రూపాయి అయ్యేది. ఇట్లనిరి. నేను లెక్కించినాను. పెద్ద వ్యాపారస్తులైనను 14 అణాలు ధర్మ సేవకు వినియోగించి రెండు అణాలు మాత్రమే తమ అవసరాల కొరకు యుంచుకునేవారు.

వీరి తాత గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పాత అనుచరులైన మౌల్వీ బుర్హానుద్దీన్ (రజి) మొ॥ వారి వలె వీరికి ప్రచార ఉత్తేజము గలదని అనిరి. దైవ మార్గములో వినియోగించు ఉత్తేజము హజ్రత్ సేఠ్ అబ్దుర్రహ్మాన్ (రజి) వలె యుండెను... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వద్దకు అల్లాహ్ తఆలా హజ్రత్ సేఠ్ అబ్దుర్రహ్మాన్ అల్లాహ్ రఖ్ఖా (రజి)

రూపంలో దేవదూతలను పంపగా నా వద్దకు మీ రూపంలో దేవదూతలను పంపెను. (తాబయీన్ అస్హాబె అహ్మద్ సంపుటి 9 పుట 348, 349)

ఇది వారి, వారి కుటుంబ సంక్షిప్త పరిచయము. వారి నిరాడంబరత, సాదాతనము గురించి వారి కుమారుడు ఒక సంఘటన వ్రాసిరి. ఒక సారి వీరు ఢిల్లీ రేల్వే స్టేషన్‌లో నిలిచి యున్నప్పుడు ఎర్ర చొక్కా ధరించి యుండిరి. కులి, అనగా మూటలు మోసే కూలి, పని చేసేవారి చొక్కాలు కూడ ఎర్రగా యుండును. ఒక కుటుంబము వచ్చి వీరిని కులీగా భావించి, మా ఈ వస్తువులు మోసి అక్కడికి చేర్చమని అనిరి. వారేమియును మాట్లాడకుండా వస్తువులు ఎత్తుకొని అక్కడికి చేర్చిరి. ఇప్పుడు మృతి చెందిన హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అల్లాదీన్ గారి గురించి నేను మాట్లాడుచున్నాను. వీరక్కడికి తీసుకెళ్లిరి. ఆ వ్యక్తి డబ్బులు ఇవ్వబోతుండగా మీరు సహాయము చేయమని అడిగిరి. నేను సహాయము చేసినాను. దీనికి ఎలాంటి కూలి యుండదు. ఆ వ్యక్తి ఇది చూచి ఎంతో నివ్వెరపోయెను. అనగా పూర్తి నిరాడంబరత కలిగియుండిరి. ఇక్కడికి కూడ మొదటి సారి 2003లో వచ్చినప్పుడు, లేదా మొదటి సారి కాకున్నను 2003లో మాత్రం వచ్చిరి. కొంత మేరకు వారి ఆరోగ్యము కూడ మంచిగా లేకుండెను. విమానాశ్రయములో కొంత రవాణా ఏర్పాట్లు సరిగ్గా లేకుండెను. చాలా సమయమం వరకు వేచి చూడాల్సి వచ్చెను. విడిది ఏర్పాట్లు కూడ మంచిగా లేకున్నను ఎలాంటి ఫిర్యాదు చేయకుండా జమాఅత్ ఏర్పాట్లకు లోబడి ఆ రోజులను గడిపిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి సంతానమును కూడ సత్కార్యములపై నిలుపుగాక! వారికి సదా రక్షకుడు, సహాయకుడిగా యుండుగాక! వారి సతీమణి వారి కంటే ముందే మృతి చెందిరి. వారి అంత్యక్రియ ప్రార్థన నేనిప్పుడు నమాజుల తరువాత చదివింతును."

*(వార పత్రిక బదర్ 26 మే 2011 పుటలు 9-11)*

❖❖❖

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا
عَبْدُهُ وَرَسُوْلُهُ ۔ اَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔
بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔
الرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مَالِكِ يَوْمِ الدِّيْنِ ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔
اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ
غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ ۔ آمين
اللّٰهم صلّ علیٰ محمّدٍ وعلیٰ اٰلِ محمّدٍ کما صلّیت
علیٰ إبراهيم وعلیٰ اٰلِ إبراهيم إنّك حميدٌ مّجيد
اللّٰهم بارك علیٰ محمّدٍ وعلیٰ اٰلِ محمّدٍ کما بارکت
علیٰ إبراهيم وعلیٰ اٰلِ إبراهيم إنّك حميدٌ مّجيد

## హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం కాలంలో సూర్య, చంద్ర గ్రహణము గురించి భవిష్యవాణి.

నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం సత్యము సూర్య, చంద్ర గ్రహణ సంకేతముల ఆధారముగా". ఈ ఉపన్యాసమునకు కేంద్ర బిందువు మన యజమాని, నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీసు. తుది కాలములో అవతరించబోవు హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం సమయమున సూర్య, చంద్ర గ్రహణము రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో

సంభవించును, అది హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం కొరకు ఒక సంకేతమగునని అందులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప భవిష్యవాణి చేసినారు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

عَالِمُ الْغَيْبِ فَلَا يُظْهِرُ عَلَىٰ غَيْبِهِ أَحَدًا ۔ إِلَّا مَنِ ارْتَضَىٰ مِن رَّسُولٍ

**(అల్ జిన్న్: 27,28)** అనగా అతడు రహస్యమునెరుగువాడు. కనుక అతడు తమ రహస్యముపై ఎవడిని జయించనివ్వడు. తమకు ప్రీతి పాత్రుడైన ప్రవక్తకు తప్ప. కనుక అతడతనిని కాపాడుచు అతనికి ముందు, వెనుక నిశ్చయముగా నడుచును. (అనగా అతడు అతనికి అధికముగా పరోక్ష విద్యలు అందించును.) ఈ సూక్తితో మనకు తెలియునదేమనగా అల్లాహ్ తఆలా ప్రవక్తలకు అల్లాహ్‌తో అతి సమీప సంబంధముండును. వారు ఎంతగా పరోక్ష విద్య పొందుతురనగా ఇతరుల కంటే భిన్నులుగా మారుదురు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తఆలా చాలా అధికముగా పరోక్ష విద్య నందించి యుండెను. వారిట్లు భవిష్యవాణి చేసిరి. అంతిమ కాలములో ప్రపంచము దేవుని నుండి దూరమైనప్పుడు అతడు దాని మార్గదర్శనము కొరకు ఒక మసీహ్, మహ్దీని పంపును. వారి ద్వారా విశ్వాసము మరల ప్రపంచములో స్థాపించబడును. వారి ద్వారానే ఇస్లాం పునర్నిర్మాణము జరుగును. ఆంహజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లం రాబోవు వాగ్దత్తను గుర్తించుటకు అనేక సంకేతములు తెలిపిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన వాగ్దత్త మసీహ్, వాగ్దత్త మహ్దీ కాలపు అనేక గుర్తులను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు

తమ పుస్తకము 'దావతుల్ అమీర్'లో ప్రస్తావించిరి. వీటిలోని సూర్య, చంద్ర గ్రహణ సంకేతములు ఇప్పుడు నా ఉపన్యాస శీర్షిక.

హిజ్రి 4వ శతాబ్దములో హజ్రత్ అలి బిన్ ఉమర్ అల్ బఘ్దాది అద్దారె ఖుత్నీ (హిజ్రి 306 – హిజ్రి 385 అనగా 995 క్రీ.శ.) చాలా గొప్ప హదీస్ పండితులుగా జరిగిరి. వారు తమ సునన్ దారె ఖుత్నీలో హజ్రత్ ఇమామ్ బాఖిర్ ముహమ్మద్ బిన్ అలి రజియల్లాహు తఆలా అన్హు (హజ్రత్ ఇమామ్ జైనుల్ ఆబిదీన్ రజియల్లాహు తఆలా అన్హు సుపుత్రులు) కథనముతో ఈ క్రింది హదీసు వ్రాసిరి.

اِنَّ لِمَهْدِيِّنَا اٰيَتَيْنِ لَمْ تَكُوْنَا مُنْذُ خَلَقَ اللهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ يَنْكَسِفُ الْقَمَرُ لِاَوَّلِ لَيْلَةٍ مِّنْ رَمَضَانَ وَتَنْكَسِفُ الشَّمْسُ فِي النِّصْفِ مِنْهُ

**(సునన్ దారె ఖుత్నీ సంపుటి 1 పుట 188, ముద్రణ అన్సారి ఢిల్లీ)**

అనగా మన మహ్ది కొరకు రెండు సంకేతములు నిర్ణయించబడినవి. భూమ్యాకాశములు సృష్టించబడినప్పటి నుండి ఏ అవతారుని కొరకు ఈ సంకేతములు ప్రత్యక్షము కాలేదు. వాటిలో ఒకటి ఏమనగా వాగ్దత్త మహ్ది కాలములో చంద్రునికి (దాని నిర్ణీత రాత్రులలో) మొదటి రాత్రి గ్రహణము సంభవించును. సూర్యునికి (దాని నిర్ణీత దినములలో) మధ్య దినమున గ్రహణము సంభవించును. ఇవి ఎటువంటి సంకేతములనగా భూమ్యాకాశములు సృష్టించబడినప్పటి నుండి ఏ అవతారుని కొరకు ఈ సంకేతములు ప్రత్యక్షము కాలేదు.

ఆంహజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లం ఈ అద్భుత, సాటిలేని

భవిష్యవాణిని ముస్లిం మత పెద్దలు తమ పుస్తకములలో ప్రవేశపెట్టుచు వచ్చిరి. సున్నీ, షీఆ ఇరు పక్షముల హదీస్ పుస్తకములలో ఈ హదీసు దర్శనమిచ్చును. పలు పుస్తకముల సూచనలిట్లు గలవు.

(1) ఫతావా హదీసియా హాఫిజ్ ఇబ్నె హజర్ మక్కీ **రచన** అల్లామా షేఖ్ అహ్మద్ షహాబుద్దీన్ హజర్ అల్‌ముహౌసమీ ముద్రణ మిస్ర్ పుట 31

(2) అహ్వాలుల్ ఆఖిరహ్ **రచన** హాఫిజ్ ముహమ్మద్ లఖూకె పుట 23 ముద్రణ హిజ్రి 1305

(3) ఆఖ్రీ గత్ **రచన** మౌల్వీ ముహమ్మద్ రమజాన్ హన్ఫీ ముజ్తబాయి ముద్రణ హిజ్రి 1278

(4) హుజజుల్ కిరామహ్ **రచన** నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు పుట 344

(5) అఖాయిదుల్ ఇస్లాం **రచన** మౌలానా అబ్దుల్ హఖ్ గారు ముహద్దిస్ ఢిల్లీ పుట 182 ముద్రణ హిజ్రి 1292

(6) ఖియామత్ నామా ఫార్సీ "అలామాతె ఖియామత్" ఉర్దు **రచన** హజ్రత్ షాహ్ రఫీవుద్దీన్ గారు ముహద్దిస్ ఢిల్లీ

(7) ఇఖ్తిరాబుస్సాఅహ్ **రచన** నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు పుట 106 ముద్రణ హిజ్రి 1301

(8) మక్తూబాతె ఇమామ్ రబ్బాని ముజద్దిద్ అల్ఫె సాని సంపుటి 2 పుట 132

(9) షీఆ వారి నమ్మకమైన పుస్తకములు బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 85, అక్మాలుద్దీన్ పుట 368

(పై సూచనలన్నియు గౌ॥ స్వర్గీయ మలిక్ అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్

గారి పుస్తకము అహ్మదియ్య పాకిట్ ముద్రణ క్రీ.శ.1938, గౌ॥ మౌల్వీ అబ్దుల్ హఖ్ ఫజల్ ముబల్లిఘె సిల్సిల అహ్మదియ్య పుస్తకము "రమజానుల్ ముబారక్ ప్రాముఖ్యత, ప్రాధాన్యతకు రెండు ఆకాశ సాక్ష్యములు సూర్య, చంద్ర గ్రహణములు" ముద్రణ ప్రచురణ విభాగము అహ్మదియ్య జమాఅత్ హైద్రాబాద్ నుండి తీసుకోబడినవి)

హజ్రత్ షేఖ్ నిమతుల్లాహ్ వలీ రహ్మతుల్లాహ్ అలైహి ఢిల్లీ చుట్టు ప్రక్కల నివాసముండేవారు. భారత దేశ దైవమిత్రులలో ఒకరు. వారి కాలము హిజ్రి 560. వారి కవితా సంగ్రామం అధారముగా వారు తమ పారసీక కవిత్వములో ఇట్లు తెలిపినట్లు కథనము గలదు.

مہدئی وقت وعیسئ دوراں　　　ہر دورا شہسوارے مے بینم

వారొక్కరే మహ్ది, ఈసా. రెండు లక్షణములు కలిగి యుందురు.

ماہ را روسیاہ مے نگرم　　　مہر را دلفگارے مے بینم

చంద్రునికి, సూర్యునికి గ్రహణము పట్టినట్లు నేను చూచుచున్నాను.

అహ్లె హదీస్ పెద్దలు మౌలానా మౌల్వీ హాఫిజ్ ముహమ్మద్ మౌలానా బారకల్లాహ్ లఖూకె గారు తమ పుస్తకము అహ్వాలుల్ ఆఖిరహ్‌లో ఈ పంక్తిని వ్రాసిరి.

تیرھویں چن ستیھویں سورج گرہن ہوسی اس سالے　　　اندر ماہِ رمضانے لکھیا ایہہ بک روایت والے

అనగా ఒక హదీసు కథనంలో రమజాన్ మాసములో ఆ సంవత్సరము 13వ తేదీన చంద్ర గ్రహణము, 27 తేదీన సూర్య గ్రహణము సంభవించునని వ్రాసి యున్నది.

**(14వ శతాబ్దపు అనిర్వచనీయ ప్రాముఖ్యత రచన గౌ॥ మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారు పుట 122)**

ఈ పంక్తిలో చంద్ర గ్రహణ తేదీ 13 రమజాన్, సూర్య గ్రహణ తేదీ 27 రమజాన్ అని తెలుపబడినది. పవిత్ర హదీస్, ప్రకృతి చట్టము ప్రకారము ఈ తేదీలు 13 మరియు 28 అగునని మున్ముందు స్పష్టము చేయబడును.

పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రళయ దినము సమీపించు ప్రస్తావనలో గ్రహణ ప్రస్తావన గలదు. అది ఈ హదీస్‌ను గట్టిగా బలపరచును. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

فَإِذَا بَرِقَ الْبَصَرُ (8) وَخَسَفَ الْقَمَرُ (9) وَجُمِعَ الشَّمْسُ وَالْقَمَرُ (10)
يَقُولُ الْإِنْسَانُ يَوْمَئِذٍ أَيْنَ الْمَفَرُّ (11)

**(అల్ ఖియామహ్:8-11)** అనగా నీవు సమాధానముగా ఇట్లనుము. చంద్ర గ్రహణము సంభవించును. సూర్య చంద్రులు ఏకము చేయబడును. మానవుడానాడు పలాయనమగు మార్గమేది అనును ?

అవతరించే వాగ్దత్త కాలము అంతిమ కాలములో సూచించబడెను. అందుకే పవిత్ర ఖుర్ఆన్ నుండి కూడ పైన ప్రస్తావించిన హదీసును బలపరచు విషయము లభించును. అనగా ఈ భవిష్యవాణి మూలము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. వివరణ హదీసులో గలదు.

ఇన్జీల్‌లో కూడ ఇట్లు వచ్చినది. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం తమ అవతరణ సంకేతములలో ఒక సంకేతము "సూర్యుడు చీకటిమయమగును, చంద్రుడు తన కాంతిని వెదజల్లదని" తెలిపిరి.

**(మత్తయి: అధ్యాయము: 24, సూక్తి 29)**

కల్కి అవతారుడు ప్రభవించినప్పుడు సూర్య, చంద్రాదులకు గ్రహణము సంభవించునని మహాత్మ సూర్దాస్ గారు కూడ భవిష్యవాణి

చేసిరి. వారిట్లు వ్రాసిరి.

دُشٹ دُشٹ کوایسا کاٹے جیسے کیٹ مرے      چندرسوری کو راہوگرلےمرتیوبہت پڑے

దుష్టుడు దుష్టున్ని కీటముల వలె నాశనము చేయును. సూర్య చంద్ర గ్రహణము సంభవించును. రక్తపాతము అధికమగును.

(సూర్ సాగర్)

సిక్కు మత పవిత్ర గ్రంథము శ్రీ గురు గ్రంథ్ గారిలో ఇట్లు వ్రాసియున్నది.

بلے چھلن سبل طِن بھگت پھلن کاہن کور      نہہ کلنک بجے ڈنگ چڑھودل روند جیو

అనగా భాట్ గారిట్లనిరి. మహారాజా వారు రాజా బల్‌ను ఓడించిరి. పాపిస్టులను నాశనము చేసిరి. భక్తులను ఆనందపరచిరి. మహారాజా వారు నిహకలంక్‌గా అవతరించినప్పుడు సూర్య, చంద్రాదులు అతని వెంట యుండును. అనగా అతని కొరకు సాక్ష్యమిచ్చును.

(పైన వ్రాసిని రెండు సూచనలు గౌ॥ మౌల్వీ బషీర్ అహ్మద్ ఢిల్లీ గారి పుస్తకము ముస్లిహ్ ఆఖిరుజ్జమాన్ నుండి తీసుకోబడినవి. ముద్రణ నజారత్ దావత్ వ తబ్లీఘ్)

సారాంశమేమనగా ఇతర మత గ్రంథములలో కూడ సూర్య, చంద్ర గ్రహణముల సంకేతము గురించి ప్రస్తావన గలదు. దారె ఖుత్నీ హదీస్‌లో ఈ సంకేతము గురించి చాలా వివరణ గలదు. దానిని నేనిప్పుడు ప్రస్తావించుచున్నాను.

## సూర్య, చంద్ర గ్రహణము ప్రకృతి చట్ట ఆధారముగా

సూర్య, చంద్ర గ్రహణములు ప్రకృతి చట్టముతో ముడిపడియున్నవి. పవిత్ర ఖుర్ఆన్ ప్రకృతి చట్టము వైపు పదే పదే దృష్టి మరల్చుమని

సూచించెను. కనుక సూర్య, చంద్ర గ్రహణముల గురించి ప్రకృతి చట్టమును ప్రస్తావించుట సమంజసమని భావించుచున్నాను. దీని వలన పవిత్ర హదీసును అర్థము చేసుకొనుటకు సహాయము లభించును. సూర్య, చంద్ర, పృథ్వీ వ్యవస్థతో సూర్య, చంద్ర గ్రహణమునకు సంబంధము గలదు. సూర్య, చంద్ర, పృథ్వీ వ్యవస్థను పవిత్ర ఖుర్ఆన్ చాలా గొప్ప రీతిలో ప్రస్తావించెను. యాసీన్ అధ్యాయము మధ్యలో ఈ సూక్తులు గలవు.

سُبْحَانَ الَّذِیْ خَلَقَ الْأَزْوَاجَ كُلَّهَا مِمَّا تُنْبِتُ الْأَرْضُ وَمِنْ أَنْفُسِهِمْ وَمِمَّا لَا يَعْلَمُوْنَ
(37) وَآيَةٌ لَّهُمُ اللَّيْلُ نَسْلَخُ مِنْهُ النَّهَارَ فَإِذَا هُمْ مُّظْلِمُوْنَ (38) وَالشَّمْسُ تَجْرِیْ
لِمُسْتَقَرٍّ لَّهَا ذٰلِكَ تَقْدِيْرُ الْعَزِيْزِ الْعَلِيْمِ (39) وَالْقَمَرَ قَدَّرْنَاهُ مَنَازِلَ حَتّٰى عَادَ
كَالْعُرْجُوْنِ الْقَدِيْمِ (40) لَا الشَّمْسُ يَنْبَغِیْ لَهَا أَنْ تُدْرِكَ الْقَمَرَ وَلَا اللَّيْلُ سَابِقُ
النَّهَارِ وَكُلٌّ فِیْ فَلَكٍ يَّسْبَحُوْنَ (41)

(యాసీన్ : 37 - 41 సూక్తులు)

అనగా భూమి మొలపించిన దానిలో నుండి, స్వయం వారి ప్రాణం నుండి, వారు ఎరుగని వస్తువుల నుండి కూడ వివిధములైన జతలను పుట్టించిన వాడే పవిత్రుడు. రాత్రి కూడ వారి కొరకు ఒక గొప్ప సంకేతము. దానిలో నుండి లాగి మేము దినమును తీసికొందుము. దాని తరువాత వారు హఠాత్తుగా చీకటిలో వుండి పోవుదురు. సూర్యుడు ఒక నిర్ణీత స్థానము వైపు పయనించుచున్నాడు. ఇది శక్తిమంతుడైన, సర్వజ్ఞుడైన అల్లాహ్ నిర్ణయించిన శాసనము. చంద్రున్ని (చూడుము) మేము దానికి కూడ స్థావరములు నియమించి వున్నాము. ఇది (ఆ స్థావరాలను దాటుచు) ఒక పురాతన కొమ్మ వలె అయిన తరువాత తిరిగి వచ్చును. సంవత్సర భ్రమణములో ఎప్పుడేని చంద్రుని వద్ద చేరు శక్తి సూర్యునికి లేదు.

సమానత్వమునవలంభించి పగలును (సూర్యుని) పట్టే శక్తి రాత్రికి (చంద్రునికి) లేదు. ఇవన్నియు ఒక నిర్ణీత మార్గములో సులభముగా నడుచుచు పోవును.

ఐదు సూక్తులను నేను పఠించితిని. అల్లాహ్ తఆలా జంటలను పుట్టించినాడను గొప్ప ప్రాథమిక యదార్థమును మొదటి సూక్తిలో ప్రస్తావించెను. భూ భ్రమణ ఫలితముగా ఏర్పడు రాత్రి, పగలును రెండవ సూక్తిలో ప్రస్తావించెను. సూర్య కదలిక గురించి మూడవ సూక్తిలో ప్రస్తావన గలదు. చంద్రుని కదలిక ప్రస్తావన నాలుగవ సూక్తిలో గలదు. ఐదవ సూక్తిలో సూర్యుని, చంద్రుని, దివారాత్రుల ప్రస్తావన కలిపి గలదు. అనుభవము, శాస్త్రము ప్రకారము తెలియునదేమనగా భూమి, చంద్రుడు ఒక దాని వెనుక ఒకటి భ్రమించును. ఒక నెలలో ఒక భ్రమణను పూర్తి చేయును. భూమి, చంద్రుని జంట సూర్యుని చుట్టు తిరుగును. ఒక భ్రమణమును ఒక సంవత్సరములో పూర్తి చేయును.

సూర్యుడు తమ జంటలతో (అనగా భూమి, చంద్రుడు కూడ ఇందులో యున్నారు) కలిసి నక్షత్ర వీధి చుట్టు భ్రమించును. ఒక భ్రమణమును సుమారు 20 కోట్ల సంవత్సరములలో పూర్తి చేయును. మన సూర్యుని చుట్టు అనన్య నక్షత్రములు, నక్షత్ర వీధులు తమ తమ కాలములో భ్రమించుచున్నాయి. سُبْحَانَ الَّذِی خَلَقَ الْأَزْوَاجَ كُلَّهَا

పవిత్ర ఖుర్ఆన్ తెలిపినట్లు, శాస్త్రము దీనిని వివరించినట్లు సూర్యుడు, చంద్రుడు తమ తమ నిర్ణీత పరిధిని దాటి బయటికి వెళ్లవు. ప్రకృతి చట్టము అనుసారము అవి పని చేయును. ప్రకృతి చట్టముల ప్రకారమే సూర్యనికి, చంద్రునికి గ్రహణము సంభవించును. చంద్రుడు

భూమి చుట్టు భ్రమించుచు సూర్యుని కాంతి భూమిపై పడని విధముగా సూర్యునికి ఎదురుగా వచ్చినప్పుడు సూర్య గ్రహణము సంభవించును. భూమి చంద్రుడు, సూర్యుని మధ్య భూమి నీడ చంద్రునిపై పడే విధముగా వచ్చినప్పుడు చంద్ర గ్రహణము సంభవించును. ఖగోళ శాస్త్ర భాషలో చంద్ర గ్రహణము FULL MOON సమయమున అగును. సూర్య గ్రహణము NEW MOON సమయమున అగును.

గ్రహణము సంభవించుటకు సూర్యుడు, చంద్రుడు, భూమి మూడు ఒకే వరుసలో యుండుట అనివార్యము. లేదా సుమారు ఒకే వరుసలో యుండవలెను. చంద్రుడు, భూమి పరస్పరము ఒకదాని చుట్టు ఒకటి తిరిగే స్థాయి, రెండు సూర్యుని చుట్టు తిరిగే స్థాయిలో సుమారు 5 డిగ్రీల తేడా యుండును. ఈ తేడా లేనిచో ప్రతి నెల గ్రహణ నిబంధన పూర్తి అగును. తద్వారా ప్రతి నెల సూర్య, చంద్ర గ్రహణము సంభవించేది. కాని ఈ తేడా వలన ఒక సూర్య సం॥లో అధికాధికముగా 7 సార్లు గ్రహణము సంభవించవచ్చును. (వీటిలో 5 సూర్య గ్రహణములు సంభవించును. 3 లేదా 2 చంద్ర గ్రహణములు సంభవించును) సూర్య గ్రహణముల సంఖ్య చంద్ర గ్రహణముల కంటే అధికముగా యుండును. కాని చంద్రునికి గ్రహణము సంభవించినప్పుడు అది చాలా దూర ప్రాంతము నుండి కనిపించును. సూర్య గ్రహణము తక్కువ ప్రాంతము నుండి కనిపించును. కనుక ఒక నిర్ణీత ప్రాంతము నుండి సూర్య గ్రహణము కంటే చంద్ర గ్రహణమే అధికముగా కనిపించును.

చంద్ర భ్రమణము చాలా క్లిష్టమైనది. చంద్రుడు, భూమి మధ్య దూరములో, కాంతి ప్రయాణములో హెచ్చు, తగ్గులు సంభవించును.

ఒక సారి చంద్రుని వేగము మొదటి నెలలో వేగవంతమగును. ఒక్కో సారి నెల చివరలో అధిక వేగమగును. సూర్య దూరము, వేగములో కూడ హద్దుల లోపల హెచ్చుతగ్గులు సంభవించు చుండును. కాని అంతయు ఒక లెక్క ప్రకారము జరుగును. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విషయమును ఇట్లు ప్రస్తావించెను. اَلشَّمْسُ وَالْقَمَرُ بِحُسْبَانٍ دూరము, వేగములో ఏర్పడు హెచ్చుతగ్గుల ప్రభావము గ్రహణ తేదీలపై పడును. గ్రహణ తేదీల హద్దులు కూడ నిర్ణయించబడి యున్నవి.

ఖగోళ శాస్త్రజ్ఞులు NEW MOON నుండి నెలను ప్రారంభింతురు. వాస్తవానికి సూర్య, చంద్ర LONGITUDE ఒక్కటే యుండును. అప్పుడు చంద్రుడు అసలే కనిపించడు. కాని చంద్రుడు కనిపించేంత పెద్దగైనప్పుడు హిజ్రి నెల ప్రారంభమగును. హిజ్రి క్యాలండరును వినియోగించినచో చంద్ర గ్రహణము నెలలోని 13,14,15 తేదీలలో ఒక తేదీన సంభవించును. సూర్య గ్రహణము 27,28,29 తేదీలలోని ఒక తేదీన సంభవించును. చంద్ర గ్రహణము మొదటి రాత్రి, సూర్య గ్రహణము మధ్య రోజున అగునని భవిష్యవాణిలో తెలుపబడెను. కనుక చంద్ర గ్రహణము కొరకు రమజాన్ 13వ తేది, సూర్య గ్రహణము కొరకు రమజాన్ 28 రోజు నిర్ణయించబడెను.

మొదటి రాత్రి అనగా మొదటి తేది కాదు, చంద్ర మాస 13వ తేది. హదీసులో హిలాల్ అను పదము కాక ఖమర్ అను పదము పలుకబడినందున కూడ ఇది నిరూపితమగును. మొదటి, ద్వితీయ, తృతీయ రాత్రి చంద్రున్ని అరబ్బిలో హిలాల్ అందురు. నాలుగవ తేదీ నుండి తుది తేదీ వరకు చంద్రున్ని ఖమర్ అందురు.

(అఖ్బరుల్ మవారిద్ సంపుటి 2)

## హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమనము గురించి భవిష్యవాణి పూర్తి అగుట

పవిత్ర హదీస్ భవిష్యవాణి ఏ విధముగా సంభవించినది ? ఇప్పుడు దీని నేపథ్యమును వివరింతును. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ. 1935వ సం॥లో జన్మించిరి. నిస్వార్థపరత, రసూలుల్లాహ్ సల్లంతో ప్రేమానురాగము, ఇస్లాం సేవలో వారి జీవితము నిర్విరామంగా కొనసాగినది. క్రీ.శ. 1876 నుండి తుది శ్వాస వరకు దైవవాణి గౌరవమును పొందినారు. క్రీ.శ. 1882 సం॥ లో వారికి అవతార దైవవాణి ఈ క్రింది అక్షరములలో అందినది.

يااحمدُ بارکَ الله فِيكَ مارَميتَ اِذْ رميتَ ولٰکن الله رمیٰ۔
الرَّحمنُ علّم القراٰن۔لِتنذر قوما مااُنذر اٰباءهم۔وَلِتستبين
سبيلَ المجرمين۔قُل اِنّى اُمرتُ وانااوّلُ المؤمنين۔

(బరాహీనె అహ్మదియ్య భాగము 3)

అనగా ఓ అహ్మద్! అల్లాహ్ నీకు శుభము కలిగించెను. ధర్మ సేవలో నీవు విసిరిన బాణమును వాస్తవానికి నీవు కాదు అల్లాహ్ తాలా విసిరెను. ఎవరి తాతముత్తాతలు హెచ్చరించబడలేదో వారిని హెచ్చరించుటకు, నేరస్తుల మార్గము స్పష్టమగుటకు అల్లాహ్ తాలా నీకు పవిత్ర ఖుర్ఆన్ విద్య నొసంగెను. నన్ను అల్లాహ్ తాలా తరపున నియమించబడినానని, నేను అందరికంటే ముందు విశ్వసించుచున్నానని ప్రజలకు తెలుపుము. అల్లాహ్ ఈ విధముగా కూడ వారికి తెలిపెను.

قُل عندی شهادة من الله فهل انتم مؤمنون
قُل عندی شهادة من الله فهل انتم مُّسلمون

అనగా వారికిట్లు చెప్పుము. నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మరల వారికి చెప్పుము నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మీరు దానిని స్వీకరింతురా లేదా ?

వారీ దైవవాణీలను తమ గొప్ప రచన బరాహీనె అహ్మదియ్యలో ప్రచురించిరి.

అల్లాహ్ తఆలా ఆదేశమును పాటించుటలో భాగంగా వారు 14వ శతాబ్దికి సంస్కర్త అని ప్రకటించిరి.

అల్లాహ్ తఆలాతో ఆదేశము పొందిన తరువాత వారు 23 మార్చి 1889 తేదీన లుధ్యానా ప్రాంతములో మొదటి బైఅత్ తీసుకొనిరి. హజ్రత్ అల్‌హాజ్ హాఫిజ్ నూరుద్దీన్ రజియల్లాహు అన్‌హు (వారి మరణము తరువాత మొదటి ఖలీఫా అయిరి) అందరికంటే ముందు బైఅత్ చేసిరి. మొదటి రోజు 40 మంది వారి హస్తమున బైఅత్ చేసిరి. నేను ప్రాపంచికము కంటే ధర్మమునకు ప్రాధాన్యతనిత్తునని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేసిరి. అప్పటి వరకు కేవలం ముజద్దిద్‌గా మాత్రమే ప్రకటించుకొనిరి. క్రీ.శ.1890 చివరలో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందిరని, వారి రాక వారి పోలికలో గల వ్యక్తి ద్వారా పూర్తి కావలసియుండెనని, ఆ వ్యక్తి వారేనని అల్లాహ్ తాలా వారికి తెలిపెను. ఈ విషయము గురించి వారికి అందిన దైవవాణీలలో ఒక దైవవాణి ఇట్లు గలదు.

"అల్లాహ్ తాలా ప్రవక్త మరియమ్మ కుమారుడు మసీహ్ మరణించెను. వాగ్దానానుసారము అతని పోలికలో నీవు అవతరించితివి. وکَانَ وعداللہ مفعولاً" (తజ్కిరహ్: పుట 187)

అల్లాహ్ తాలా నుండి ఈ విషయము తెలుసుకున్న తరువాత

తానే మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అని వారు ప్రకటించుకొనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము వీరి ద్వారనే ఇస్లాం పునర్వైభవము నిర్ణయించబడియున్నది. వారు తమ ప్రకటనను నిరూపించుటకు నిదర్శములను ప్రవేశపెట్టిరి. వారు ఫతహ్ ఇస్లాం, తౌజీహె మరామ్, ఇజాల ఔహామ్ పుస్తకములను ప్రచురించిరి. కాని వర్తమాన ముస్లిం పండితులు వారిని తిరస్కరించిరి. వారిని నాస్తికుడు, అవిశ్వాసుడు, దజ్జాల్ అని అనిరి. నవూజుబిల్లాహ్. వారిని తీవ్రముగా వ్యతిరేకించిరి.

వారు నూరుల్ హఖ్ అను పుస్తకమును అరబ్బిలో రచించిరి. అందులో అల్లాహ్ తాలా ఆస్థానములో రోధించుచు దుఆ చేసిన పదములిట్లు గలవు.

"ఓ అల్లాహ్! నేను నీ వైపున కాదా ? ఇప్పుడు శాపము, తిరస్కరణ అధికమైనది. ففتح بيننا وبين قومنا بالحق وانت خير الفاتحين ఓ అల్లాహ్! ఆకాశము నుండి నా కొరకు సహాయము పంపుము. ఆపద సమయములో తన దాసునికి సహాయము చేయుటకు రా. నేను బలహీనులు, నీచుల వలె అయినాను. జాతి నన్ను నెట్టివేసెను. అవహేళనకు గురి చేసెను. బద్ర్ రోజున నీవు రసూల్ మఖ్బూల్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సహాయము చేసినట్లే నాకు సహాయము చేయుము.

واحفظنا يا خير الحافظين انّك الرّب الرحيم

كتبت علےٰ نفسك الرحمة فاجعل لنا حظاً منها وار النصرة

وارحمنا وتب علينا وانت ارحم الرحمين

(రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 6 నూరుల్ హఖ్ భాగము 1)

వారిపై చేయబడిన విమర్శలలో ఒక విమర్శ సూర్య, చంద్ర

గ్రహణము గురించి గల భవిష్యవాణి పూర్తి కాలేదని కూడ చేయబడెను. అప్పుడు అల్లాహ్ తఆలా ఒక ఆకాశ సంకేతము చూపెను. అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము 1311 హిజ్రిలో అనగా 1894 సం॥లో పవిత్ర రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో చంద్ర, సూర్య గ్రహణములు సంభవించినవి. చంద్ర గ్రహణము 13 రమజాన్‌లో రాత్రి ఆరంభములో 21 మార్చి న సంభవించెను. సూర్య గ్రహణము 28 రమజాన్ శుక్రవారమున 6 ఏప్రిల్‌లో సంభవించెను. 1894 సం॥ క్యాలండర్‌తో పాటు ఆజాద్ పత్రిక, సివిల్ ఏండ్ మిలటరీ గజెట్ (Civil and Military Gazette) లో కూడ ఈ గ్రహణము గురించి ప్రస్తావించబడెను. ఇదే విధముగా Professor T.R.Von oppolzer గారి పుస్తకము Canon of Eclips లో 1208.B.C. నుండి 2161 A.C. వరకు గ్రహణముల ఆంగ్ల తేదీలు ప్రస్తావించబడినవి. ఈ పుస్తకము నుండి కూడ పై తేదీలు రుజువగును. ఉస్మానియా యూనివర్సిటి హైద్రాబాద్ ఖగోళ శాస్త్ర గ్రంధాలయములో ఈ పుస్తకము యున్నది. 1894 సం॥ Nautical Almanac London నుండి కూడ ఈ విషయము ఋజువగును. అల్‌హందులిల్లాహ్.

## 1311 హిజ్రి సం॥ రమజాన్ గ్రహణముల ప్రత్యేకతలు

ఈ సంకేతము వెలువడిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తన పుస్తకము నూరుల్ హఖ్ ద్వితీయ భాగము రచించిరి. ఈ సంకేతముతో మన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా గొప్ప సంకేతము పూర్తి అయినదని ప్రస్తావించిరి. వారు తమ సత్యస్వప్నము ద్వారా ఇంకను ఇట్లు స్పష్టము చేసిరి. హదీస్ షరీఫ్‌లో

'అవ్వలు లైలతిన్' (మొదటి రాత్రి) అను పదములు వచ్చినవి. దీని అర్థము చంద్ర గ్రహణ మొదటి రాత్రి అనగా 13 రమజాన్ రాత్రి. ఇలాగే 'ఫిన్నిస్ఫి మిన్హు' فی النصف منه (మధ్య దినము) అను పదములు కూడ వచ్చినవి. దీని అర్థము సూర్య గ్రహణ మధ్య దినము అనగా 28 రమజాన్. అందుకే ఈ తేదీలలో గ్రహణములు సంభవించినవి. వారు తమ పుస్తకములో ఈ విశ్వాసపూరిత విషయము కూడ తెలిపిరి. భవిష్యవాణిలో గల మొదటి, మధ్య అను పదములు రెండు రకాలుగా పూర్తి అయినవి. ఒకటి తేదీల పరంగా, మరొకటి సమయ పరంగా. సమయ పరంగా ఇట్లు పూర్తి అయినవి. చంద్ర గ్రహణము ఖాదియాన్‌లో ఆరంభ రాత్రి అనగా రాత్రి మొదలు కాగానే సంభవించినది. సూర్య గ్రహణము ఖాదియాన్‌లో మధ్యహ్నము కంటే ముందు సంభవించినది. Calcutta Standard Time ప్రకారము భారత దేశములో చంద్ర గ్రహణము సా॥ 7 గం॥ల నుండి 9.30 గం॥ల మధ్య సంభవించినది. సూర్య గ్రహణము ఉ॥ 9 గం॥ల నుండి 11 గం॥ల మధ్య సంభవించినది. **(అల్‌ఫజల్ 17-8-1973)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దీనిని వివరించుచు ఇట్లు వ్యాఖ్యానించిరి.

"నిజమైన భావము, సరియైన అర్థమేమనగా రమజాన్ మొదటి రాత్రిన చంద్ర గ్రహణము సంభవించునను పదమునకు అర్థమిట్లు గలదు. చంద్ర రాత్రులనబడు ఈ మూడు రాత్రులలో మొదటి రాత్రి గ్రహణము సంభవించును. కాంతివంతమైన రోజులు నీకు తెలుసు. చెప్పవలసిన అవసరము లేదు. మొదటి రాత్రి చంద్ర గ్రహణము సంభవించుననగా రాత్రి మొదలు కాగానే ప్రారంభమగును, కొంత సమయము గడిచిన

తరువాత కాదను సంజ్ఞ ఇందులో గలదు. ఈ విషయము జ్ఞానులకు తెలిసిన విషయమే. ఈ విధముగనే చంద్ర గ్రహణము సంభవించినది. ఈ దేశములోని అనేకులు తిలకించినారు.”

(నూరుల్ హఖ్ 2వ భాగము)

సూర్య గ్రహణము మధ్య రోజు జరుగునను విషయము గురించి వారిట్లనిరి.

“సూర్య గ్రహణము దాని మధ్యలో జరుగునను విషయము భావమేనగా సూర్య గ్రహణ రోజులను సగం సగం విభజించుచు ప్రత్యక్షమగును. సూర్య గ్రహణ రోజులలో 2వ రోజు మధ్యాహ్నము దాటదు. ఎందుకనగా అదే సగమునకు హద్దు. చంద్ర గ్రహణ రాత్రులలో మొదటి రాత్రి చంద్ర గ్రహణమగునని అల్లాహ్ తఆలా నిర్ణయించినట్లు సూర్య గ్రహణ రోజులలో మధ్య సమయములో సూర్య గ్రహణము సంభవించునని కూడ నిర్ణయించెను. చెప్పిన విధముగనే జరిగినది. ప్రజా సంస్కరణకు పంపు తనకు ఇష్టమైన వ్యక్తులకు తప్ప మరెవరికి తన రహస్యములను తెలుపడు. కనుక ఈ హదీసు ఉత్తమోత్తమ ప్రవక్త అయిన దైవ సందేశరుహరులు సల్లల్లాహు అలైహి వసల్లందను విషయములో సందేహము లేదు.”

(నూరుల్ హఖ్ 2వ భాగము)

ఈ అంశ పఠనలో అల్లాహ్ తఆలా కృపానుసారము కీ.శే. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తాలా ప్రోత్సాహము, శ్రద్ధ, దుఆలు నాకు లభించినవి. అల్లాహ్ తాలా వారి స్థాయిని మరింత పెంచుగాక! సంభాషణ మధ్యలో నేను హుజూర్ గారితో ఇట్లు వేడుకొన్నాను. (ఫిన్నిస్ఫి మిన్‌హు) فی النصف منه (మధ్య దినము) రెండు విధాలుగా పూర్తి

అయినదని హుజూర్ అఖ్దస్ (అ) వ్రాసిరి. అనగా తేదీ పరంగా, సమయము పరంగా కూడ. అప్పుడు హుజూర్ (రహ్మ) ఇట్లనిరి. రెండు విధాలుగానే కాదు మూడు విధాలుగా పూర్తి అయినది. పృథ్వీ అర్థ భాగము తిలకించిన విధముగా కూడ పూర్తి అయినది. ఈ భవిష్యవాణి ద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యము రెండు నిరూపితమైనవని హుజూర్ అఖ్దస్ (అ) తెలిపిరి.

మరో ఆసక్తికరమైన విషయమును కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ పుస్తకము నూరుల్ హఖ్ ద్వితీయ భాగములో ఇట్లు తెలిపిరి. పవిత్ర ఖుర్ఆన్ చంద్ర గ్రహణము కొరకు ఉపయోగించబడు (ఖసఫ) **خسف** అను పదమును చంద్ర గ్రహణము కొరకు ఉపయోగించెను. కాని సూర్య గ్రహణము కొరకు ఉపయోగించబడు (కసఫ) كسف అను పదమును సూర్య గ్రహణము కొరకు ఉపయోగించలేదు. సూర్యుని కొరకు جُمِعَ الشَّمْسُ وَالْقَمَرُ అను పదములను వినియోగించెను.

దీనిని వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"ఒక అదనపు విషయమును సూచించుటకు పవిత్ర ఖుర్ఆన్ 'కుసూఫ్'ను 'కుసూఫ్' అని వినియోగించలేదు. చంద్ర గ్రహణము తరువాత సంభవించిన ఈ సూర్య గ్రహణము ఎంతో అసాధారనమైన అరుదైనది. ఇందుకు నీవు సాక్ష్యము కోరినచో లేదా దర్శించిన వారిని చూడదలచినచో ఈ సూర్య గ్రహణమును పరోక్ష ఉదాహరణలలో, విచిత్ర విషయములలో దర్శించిరి. కనుక రెండు ప్రఖ్యాత, ప్రసిద్ధ పత్రికలు పివొనీర్ (PIONEER),

సివిల్ మిలటరీ గజెట్ (CIVIL MILITARY GAZETTE) లో దీని గురించి వ్రాయబడిన ఆ వార్త నీకు సరిపోవును. ఆ రెండు సంచికలు మార్చి 1894లో ప్రచురితమైనవి." **(నూరుల్ హఖ్ ద్వితీయ భాగము)**

గ్రహణములు కొన్ని రకాలుగా యుండును. (క్రొన్ని గ్రహణములు తేలిక, మరికొన్ని స్పష్టముగా యుండును.)

PROFESSOR J.A. MITCHELL గారు తన పుస్తకము ECLIPSES OF THE SUN (COLUMBIA UNIVERSITY PRESS NEW YORK 5TH EDITION 1951 PAGE 53) లో నాలుగు రకాల సూర్య గ్రహణములను ప్రస్తావించినారు. ఆ 4 రకాలిట్లు గలవు.

| | | | |
|---|---|---|---|
| (1) | PARTIAL | (2) | ANNULAR |
| (3) | ANNULAR TOTAL | (4) | TOTAL |

PARTIAL గ్రహణములో సూర్యుని కొంత భాగము నల్లబడును. ANNULAR గ్రహణములో సూర్యుని మధ్య భాగము నల్లబడును. కాని కోణముల భాగము నల్లబడదు. TOTAL గ్రహణములో సూర్యుడు మొత్తం నల్లబడును. ANNULAR TOTAL పేరుతో స్పష్టమగునట్లు ANNULAR, TOTAL లోని మధ్య రకము. మూడవ రకమైన గ్రహణము అన్నిటి కంటే అరుదైనది. (ఆచార్యులు) PROFESSOR MITCHELL గారు గత గ్రహణములను పరిశీలించి ఒక శతాబ్ద కాలములో సుమారు 237 గ్రహణములు సంభవించగా వాటిలో పది మాత్రమే మూడవ రకమైన గ్రహణమునకు చెందినవని తేల్చిరి. 28 రమజాన్ 1311 హిజ్రి లో జరిగిన గ్రహణము ఈ 3వ రకమునకు చెందినదే. కనుక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపినట్లు అది సామాన్య సూర్య గ్రహణము కంటే విభిన్నముగా యుండెను.

చంద్రునికి గ్రహణము సంభవించినప్పుడు పృథ్వీలోని అర్ధ భాగము నుండి వీక్షించవచ్చునను, కాని సూర్య గ్రహణము కొద్ది ప్రాంతము నుండే వీక్షించవచ్చునను విషయము శ్రద్ధ వహించదగినది. కొన్ని సందర్భాలలో సూర్య గ్రహణము సముద్రములో లేదా జనావాసము తక్కువ యున్న ప్రాంతములో సంభవించును. క్రీ.శ. 1894 సంIIర సూర్య గ్రహణము ఆసియాలోని అనేక ప్రాంతములలో చూడబడెను. భారత దేశము కూడ ఇందులో యుండెను. భవిష్యవాణి ఉద్ధేశికులైన సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, వారి అనుచరులు తమ కనులతో దానిని వీక్షించిరి. అల్‌హందులిల్లాహ్. గ్రహణమును భారత దేశము నుండి వీక్షించదగిన విషయము కూడ సత్యాన్వేషులకు ఒక చిహ్నము. ఈ విషయము గురించి వారిట్లు వ్యాఖ్యానించిరి.

"ఓ దైవ దాసులారా! మహ్దీ అరబ్ దేశములలో, సీరియాలో జన్మించును కాని అతని చిహ్నము మా దేశములో ప్రత్యక్షమగుట మీ దృష్టిలో సమంజసమేనా అని ఆలోచించుము! గ్రహించుము! దైవ వివేకము చిహ్నమును దానికి అర్హుడైన వ్యక్తి నుండి విడదీయదు. మహ్దీ పశ్చిమములో యుండగా అతని చిహ్నము తూర్పులో బహిర్గతమగుట ఎట్లు సాధ్యమగును. మీరు సత్యాన్వేషులైనచో మీకిది సరిపోవును."

(నూరుల్ హఖ్ ద్వితీయ భాగము)

ఆచార్యులు (PROFESSOR) OPPOLZER గారి పుస్తకము CANON OF ECLIPSES లో స్పష్టమైన సూర్య గ్రహణములను మాత్రమే చిత్ర పటము ద్వారా చూపనైనది. క్రీ.శ. 1894 సంIIలోని రమజాన్ సూర్య గ్రహణము స్పష్టమైనదైనందున దాని TRACK ను PROFESSOR

OPPOLZER గారు చిత్ర పటము ద్వారా చూపినారు. ఈ పుస్తకములోని చిత్ర పటము 148లో ఈ సూర్య గ్రహణ మార్గమును స్పష్టము చేసినారు. 1894 సం॥ NAUTICAL ALMANAC LONDON లో కూడ ఈ సూర్య గ్రహణ మార్గమును చిత్ర పటము ద్వారా తెలుపనైనది. ఈ రెండు పుస్తకములలో సూర్య గ్రహణ మార్గము భారత దేశము నుండి వెళ్లినట్లు చూడవచ్చును. అల్‌హందులిల్లాహ్!

ఈ విధముగా సయ్యద్నా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ఎంతో సున్నితముగా, మనోహర రీతిలో, అందమైన తరహాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు పూర్తి అయినది. فَتَبَارَكَ اللهُ أَحْسَنُ الْخَالِقِينَ. SIR ISAAC NEWTON గారు LAW OF GRAVITATION ను 17వ శతాబ్దములో కనుగొన్నారు. అంతకు ముందు ఖగోళ శాస్త్ర సూక్ష్మ విద్య సాధ్యము కాకుండెను. కాని పరోక్ష విద్య తెలిసిన అల్లాహ్ తాలా నుండి వార్తనందుకొని మన సయ్యద్నా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇటువంటి ఆశ్చర్యకరమైన భవిష్యవాణి చేసినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ వార్తనందించుటకు ఇంతకంటే గొప్ప ఆకాశ చిహ్నము ఊహకందలేదు. سبحان الله وبحمده سبحان الله العظيم - اللّٰهم صلّ علىٰ محمّد وآلِ محمّد

## భవిష్యవాణి పూర్తి అయినందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున శుభాకాంక్షలు

రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ గొప్ప భవిష్యవాణి పూర్తి అయినందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చాలా ఆనందపడిరి. 1894 సం॥లో ప్రచురితమైన తమ పుస్తకము నూరుల్

హాఖ్ ద్వితీయ భాగములో వారొక సుదీర్ఘ అరబ్బి పద్యము రచించిరి. అందులో వారు తమ కృతజ్ఞత భావములను వ్యక్తపరచి జమాఅత్‌నకు శుభాకాంక్షలు తెలిపిరి. ఈ అరబ్బి పద్యములోని కొన్ని పంక్తుల అనువాదము తెలుగులో ప్రవేశపెట్టెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"ఓ జమాఅత్ సోదరులారా ! మీకు శుభవార్త
ఓ జమాఅత్ మిత్రులారా ! మీకు శుభాకాంక్షలు
దైవ కరుణ ప్రకాశము ప్రత్యక్ష్యమైనది
రెండు కనులు గల వ్యక్తికి ద్వారము తెరుచుకున్నది
ఈ దేశములలో సూర్యునికి, చంద్రునికి
దైవాజ్ఞతో రమజాన్‌లో గ్రహణము సంభవించినది
రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో
శుభవార్త ఎలాంటి లోపము లేని రీతిలో
ప్రత్యక్షమైనది
వాటిలో పిడుగు వంటి భయంకరము యున్నది
అశ్వరోహనుల వలె హతమార్చు ప్రకోపము గలదు
మా సత్యము ప్రత్యక్షమైన రోజు ఇది
ప్రతి అబద్ధీకుడు, అశాంతి కారకుడు మరణించెను
ప్రతి వివేకవంతుడు నేడు రోధించుచున్నాడు
అల్లాహ్ తాలా కరుణల స్మరణ ఈ రోధనకు కారణం
రోధకులు ఆంహజ్రత్ సల్లం భవిష్యవాణిని

దృఢపరచుచు, ఆ నిజమైన ఉపకారి వైభవమును గ్రహించుచున్నారు.

బైఅత్ చేయు ప్రతి వివేకుడు నూతన విశ్వాసము పొందినట్లు తన విశ్వాసములో పెరిగెను.

❖

రమజాన్ గడిచిపోయిన తరువాత ప్రజల కొరకు ఒక్క పండుగ, మనకు రెండు పండుగలు గలవు

❖

చంద్రుదు మీకు మార్గదర్శనము చేయుచున్నాడు. సూర్యడు మిమ్ములను విశ్వాసము వైపు పిలుచుచున్నాడు.

మీ ప్రయోజనముకై దేవుని తరపున సంకేతము బహిర్గతయమ్యెను. అతడు మీ దేశములోనే అవతారుని సహాయమునకు ప్రత్యక్షమయ్యెను.

ఇదేదో మాంత్రికుని కార్యమా ? లేదా అల్లాహ్ తఆలా గొప్ప సంకేతమా ?

ఇది నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనము ప్రజల ఆశ్రయము, వీరుల నాయకులు

❖

ఓ నా జాతి నా సంకేతము రమజాన్‌లో వెలువడెను కరుణామయుడైన అల్లాహ్, వరప్రదాత తరపున

నీవు కోరినచో మా దేవుని సూక్తులను చదువుము
ఆ సూక్తి ఖసఫల్‌ఖమరు. క్రూరమును వీడుము
పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల వివరణలోనే హదీస్, నబీ
సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ గలదు

ఇదొక సుదీర్ఘ పద్యము. ఈ క్రింది ప్రార్థనతో ముగియును.

یا ربّ بارکها بوجه محمّد ریق الکرام ونخبة الاعیان

ఓ అల్లాహ్! ఉత్తములలో ఉత్తములైన,
సత్యవంతులలో గొప్పవారైన ముహమ్మద్
సల్లల్లాహు అలైహి వసల్లం మాట కొరకు ఇందులో
శుభము కలిగించుము."

اللّٰهم صلّ علیٰ سیّدنا و مولٰنا محمّد و علیٰ اٰلِ
سیّدنا ومولٰنا محمّد وبارك وسلّم انّك حمید مّجید

## క్రీ.శ.1895 (1312 హిజ్రి) లో రెండవ సారి రమజాన్‌లో గ్రహణము

రమజాన్‌లో రెండు సార్లు గ్రహణము సంభవించునని హదీసులో ప్రస్తావించనైనది.

اِنَّ الشَّمۡسَ تَنۡکَسِفُ مَرَّتَیۡنِ فِی رَمَضَانَ

(ముఖ్తసిర్ తజ్కిరహ్ ఖుర్తబీ 148 అల్‌ఖుతుబ్ అమర్ బాని అబ్దుల్ వహాబ్ షీరాని రహ్మాహుల్లాహ్)

రెండవ సారి క్రీ.శ.1895లో రమజాన్ నెలలో గ్రహణములు సంభవించెను. ఈ గ్రహణములు ఖాదియాన్ నుండి కనిపించలేదు.

భూ మండలంలోని కొన్ని పశ్చిమ ప్రాంతముల నుండి కనిపించెను. చంద్ర గ్రహణము 11 మార్చి 1895 తేదీన సంభవించగా సూర్య గ్రహణము 26 మార్చి 1895 తేదీన సంభవించెను. ఈ గ్రహణముల సమయములో కూడ ఖాదియాన్‌లో రమజాన్ 13వ, 28వ తేదీలే యుండెను. ప్రాంతము మారినందున గ్రహణ తేదీలు మారవచ్చును. ఈ సారి సూర్య గ్రహణము అంత స్పష్టముగా కనిపించలేదు. అందుకే PROFESSOR VON OPPOLZER గారు తన పుస్తకములో దీని చిత్ర పటము ఇవ్వలేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ.1907లో ప్రచురితమైన తమ పుస్తకము హఖీఖతుల్ వహీలో ఈ గ్రహణములను కూడ ప్రస్తావించినారు. వారిట్లనిరి.

"మరో హదీసులో ప్రస్తావించినట్లు ఈ గ్రహణము రెండు సార్లు రమజాన్‌లో సంభవించినది. ఒక సారి ఈ దేశములో రెండవ సారి అమెరికాలో. హదీస్ సూచించిన తేదీలలోనే రెండు సార్లు సంభవించినది. ఈ గ్రహణముల సందర్భమున మహ్దీ మాహూద్ అని ప్రకటించిన భూమండలంపై నేను తప్ప మరెవరు లేకుండెను. ఈ గ్రహణమును తన సంకేతముగా మరెవ్వరు నిర్ణయించలేదు. ఉర్దు, పారసీక, అరబ్బిలో వందలాది కరపత్రములు, పత్రికలు ప్రపంచవ్యాప్తముగా ముద్రించబడినవి. అందుకే ఈ ఆకాశ సంకేతము నా కొరకు ప్రత్యేకించబడెను. ఇందుకు రెండవ నిదర్శనము ఏమనగా ఈ సంకేతము ప్రత్యక్షము కాక 12 సం॥ల ముందు అల్లాహ్ తాలా ఈ సంకేతము గురించి వార్తనందించెను. ఈ వార్త బరాహీనె అహ్మదియ్యలో ప్రచురితమై సంకేతము వెలువడక ముందే లక్షలాది ప్రజలకు తెలిసిపోయినది." **(హఖీఖతుల్ వహీ : 195)**

مُنْذُ خَلَقَ اللهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ వివరణ, సూర్య, చంద్ర గ్రహణము రమజాన్ నెలలో అనేక సార్లు సంభవించినదను విమర్శకు సమాధానము.

సూర్య, చంద్ర గ్రహణము రమజాన్ నెలలో అనేక సార్లు సంభవించినదని విమర్శ చేయబడును. కనుక 1311 (1894) హిజ్రి గ్రహణమునకు ప్రాముఖ్యత ఇవ్వరాదు. అప్పుడప్పుడు రమజాన్ మాసములో రెండు గ్రహణములు సంభవించుచుండును. కాని పవిత్ర హదీస్‌లో నిర్ణీత తేదీల ప్రస్తావన గలదు. ప్రకటనకర్త యుండుట తప్పని నిబంధన గలదు. لَمْ تَكُوْنَا مُنْذُ خَلَقَ اللهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ అను పదములు ఈ భవిష్యవాణిలో ఏదో సాధారణ విషయము సూచించబడలేదని స్పష్టముగా తెలుపుచున్నవి.

నేను చేసిన పరిశోధన ప్రకారము తెలియునదేమనగా సుమారు ప్రతి 22 సం॥లలో ఒక సారి లేదా రెండు సార్లు రమజాన్ నెలలో ప్రపంచములోని ఏదో ఒక ప్రాంతములో చంద్ర, సూర్య గ్రహణము సంభవించుచుండును. కాని ఒక నిర్ణీత ప్రాంతము నుండి రమజాన్ నిర్ణీత తేదీలలో రెండు గ్రహణములు సంభవించుట అను ఈ సంఘటనను సాటిలేనిదిగా చేయును. క్రీ.శ. 1894 గ్రహణమును ఇతర గ్రహణములతో పోల్చుట ఒక విశ్వాసపూరిత విషయమగును.

ఉస్మానియా విశ్వవిద్యాలయములో రీడర్ అయిన నా మిత్రులు DR. GOSWAMI MOHAN BALLABH తో కలిసి నేను రమజాన్‌లో సంభవించిన గ్రహణములను పరిశోధించినాను. మా పరిశోధన ఫలితమిట్లు తేలినది. రెండు శతాబ్దములలో 17 సార్లు సూర్య, చంద్ర రెండు గ్రహణములు రమజాన్ నెలలో సంభవించినవి. కాని 1894 సం॥లో

మాత్రమే సూర్య, చంద్ర గ్రమణము ఖాదియాన్‌లో నిర్ణీత తేదీలలో సంభవించినవి. కొల్కత్తలో భారత దేశ ప్రభుత్వ సంస్థ Meteorological Department Postional Astronomy Centre యున్నది. నా అభ్యర్థన మేరకు అక్కడి శాస్త్రవేత్తలు కూడ పరిశోధన చేసినారు. వారు పది సార్లు జరిగిన గ్రహణములను చదివినారు. 1894 సం॥లో సంభవించిన సూర్య, చంద్ర రెండు గ్రహణములు మాత్రమే ఖాదియాన్ నుండి వీక్షించబడినట్లు వారు తెలుసుకున్నారు. దీని వివరాలు Review of Religions పత్రిక జూలై 1987 సం॥ సంచికలో ప్రచురితమైనవి. ఉద్ధేశమేమనగా ఖాదియాన్ నుండి రెండు గ్రహణములు నిర్ణీత తేదీలలో విక్షీంచబడుట ఒక సాధారణ విషయము కాదు. రమజాన్‌లో సంభవించిన అనేక సూర్య, చంద్ర గ్రహణములలో ఈ ఒక్క సూర్య, చంద్ర గ్రహణము మాత్రమే ఈ లక్షణము కలిగియున్నది.

భవిష్యవాణి పూర్తి అగుటకు దావాదారుడు యుండుట అనివార్య నిబంధన. సూర్య చంద్ర గ్రహణము మహ్దీ ప్రయోజనము కొరకని పవిత్ర హదీస్‌లోని اِنَّ لِمَهْدِيِّنَا పదములు స్పష్టము చేయుచున్నవి. కేవలము గ్రహణములు సంభవించుట చర్చ ఉద్ధేశము కాదు. సంకేత రూపంలో ఈ గ్రహణములు ఎన్నడు సంభవించలేదని مُنْذُ خَلَقَ اللّٰهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ తో తెలియుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ఆది నుండి నేటి వరకు రమజాన్ మాసములోని ఈ తేదీలలో ఎన్ని సార్లు సంభవించినదను విషయముతో మాకు సంబంధము లేదు. మా ఉద్ధేశమేమనగా ప్రపంచములో మానవ జన్మ ప్రారంభమైనప్పటి నుండి సంకేత రూపంలో నా హయాంలో నా కొరకు మాత్రమే సంభవించినది. నా కంటే పూర్వము మరెవ్వరి కొరకు ఈ సంఘటన సంభవించలేదు.

అనగా ఒక వైపు మహ్దీ మౌవూద్ ప్రకటన చేసిన తరువాత రెండవ వైపు అతని ప్రకటన తరువాత రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించగా అతడు సూర్య, చంద్ర గ్రహణమును తన సంకేతముగా నిర్ణయించలేదు. ఇంతకు ముందెన్నడు సూర్య, చంద్ర గ్రహణము సంభవించలేదని దారె ఖుత్నీ హదీస్‌లో ప్రస్తావించబడలేదు. కాని సంకేత రూపంలో ఎన్నడు సూర్య, చంద్ర గ్రహణము సంభవించలేదని స్పష్టముగా యున్నది. ఎందుకనగా لَمْ تَكُوْنَا అను పదము స్త్రీ లింగముతో దారె ఖుత్నీలో గలదు. ఇటువంటి సంకేతము ఎన్నడు ప్రత్యక్షము కాలేదని దీని అర్థము. సూర్య, చంద్ర గ్రహణము ఎన్నడు సంభవించలేదని لَمْ تَكُوْنَا అర్థమైనచో పురుష లింగముతో ప్రస్తావించబడేది. لَمْ تَكُوْنَا స్త్రీ లింగము అయినందున దీని అర్థము آيَتَيْنِ అనగా రెండు సంకేతములు. ఈ సూర్య, చంద్ర గ్రహణమును తన సంకేతముగా పేర్కొనిన మహ్దీ దావాదారున్ని నిరూపించుట గతములో కూడ అనేక సార్లు సూర్య, చంద్ర గ్రహణము సంభవించినదని చెప్పు వ్యక్తి కర్తవ్యము. ఈ సాక్ష్యము నమ్మదగ, స్పష్టమైనదిగా యుండవలెను. ఇదెలా సాధ్యమగుననగా మహ్దీ మాహూద్ అని ప్రకటించిన వ్యక్తి పుస్తకము ప్రవేశపెట్టవలెను. దారె ఖుత్నీలోని నిర్ణీత తేదీలలో సంభవించిన సూర్య, చంద్ర గ్రహణము నా సత్యము కొరకేనని అందులో వ్రాసి యుండవలెను.

సారాంశమేమనగా సూర్య, చంద్ర గ్రహణములు వేల సార్లు సంభవించినను అభ్యంతరము లేదు. సంకేత రూపంలో ఒక దావాదారుని కొరకు ఒక్క సారి మాత్రమే సంభవించినది. ఒక మహ్దీ దావాదారుని సమయంలో సంభవించునను విషయమును హదీస్ ప్రస్తావించి తన

స్వచ్ఛత, సత్యమును నిరూపించినది." (చశ్మ మారిఫత్ :పుట 315)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకను ఇట్లనిరి.

"వాస్తవమేమనగా ఆదమ్ నుండి నేటి వరకు ఇటువంటి భవిష్యవాణి ఎవరు చేయలేదు. ఈ భవిష్యవాణి నాలుగు కోణములు కలిగియున్నది.

(1) చంద్ర గ్రహణము నిర్ణీత తేదీలలో మొదటి రాత్రి సంభవించును.

(2) సూర్య గ్రహణము నిర్ణీత రోజులలో మధ్య రోజున సంభవించును.

(3) రమజాన్ మాసమగుట.

(4) నిరాకరించబడిన దావాదారుడు యుండుట.

ఈ భవిష్యవాణి గొప్పతనమును నిరాకరించు వారు ప్రపంచములో దీని ఉదాహరణ చూపవలెను. ఉదాహరణ లభించనంత వరకు సర్వ భవిష్యవాణీలలో ఈ భవిష్యవాణియే ప్రథమ స్థానమున యుండును. దీనితో فَلَا يُظْهِرُ عَلَىٰ غَيْبِهِ أَحَدًا సూక్తి అంశము ఏకీభవించును. ఆదమ్ నుండి అంతిమము వరకు దీని ఉదాహరణ లేదని ఇందులో ప్రస్తావించబడినది.

(తుహ్ఫా గోల్డవియా పుట 29 ముద్రణ 1902)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

## బహుమాన ప్రకటన

ఎవరైనా ఈ సంకేతమునకు సాటి చూపినచో అతనికి వెయ్యి రూ॥ల బహుమానము ఇవ్వబడునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పుస్తకము నూరుల్ హఖ్ ద్వితీయ భాగములో సవాలు విసిరిరి. ఈ విషయమును వారిట్లు తెలిపిరి.

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసును మీరు తిరస్కరించినారని మీకు భయం కలుగడం లేదా ? వాస్తవానికి దాని

సత్యము పొద్దెక్కిన సూర్యుని వలె ప్రత్యక్షమైనది. మీరు గత కాలములలోని ఏదేని కాలములో దీని సాటిని చూపించగలరా ? ఇప్పుడు మీరు దర్శించినట్లు ఎవరైనా నేను అల్లాహ్ తాలా తరపున అవతరించినానని ప్రకటించిన తరువాత అతని కాలములోని రమజాన్‌లో సూర్య చంద్ర గ్రహణము సంభవించిన వ్యక్తి గూర్చి మీరేదైనా పుస్తకములో చదివిరా ? మీకు తెలిసినచో ప్రస్తావించుము. మీరిలా చేసి చూపినచో మీకు వెయ్యి రూ॥ల బహుమానము లభించును. కనుక నిరూపించి ఈ బహుమానమును పొందుము. ఈ వాగ్దానముపై నేను అల్లాహ్‌ను సాక్షిగా నిలుపుచున్నాను. మీరు కూడ సాక్షులుగా యుండగలరు. సర్వ సాక్షులలో అల్లాహ్‌యే ఉత్తముడు. నిరూపించలేనిచో జగడమారుల కొరకు సిద్ధము చేసిన అగ్నితో భయపడుము. వాస్తవానికి ఎన్నటికి నిరూపించలేరు."

(నూరుల్ హఖ్ ద్వితీయ భాగము)

## اِنَّ لِمَهْدِيِّنَا అను పదములలో ఆఁహజ్రత్ సల్లం ఆప్యాయత

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ ఇట్లనేవారు. పవిత్ర హదీస్‌లో اِنَّ لِمَهْدِيِّنَا అనగా "మన మహ్దీ" అను పదములు వచ్చినవి. వీటిలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవతరించబోవు మహ్దీతో ఎంతో ఆప్యాయత యున్నట్లు తెలియును. ప్రపంచ యజమాని సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తమ సలాం పంపినట్లు కూడ మరో హదీస్ ద్వారా తెలుస్తుంది. మంచు పర్వతములను దాటి పోవలసి వచ్చినను వెళ్లి అతని బైఅత్ చేయమని కూడ సూచించిరి. పవిత్ర హదీస్‌లో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. అల్లాహ్ ప్రతినిధి అల్‌మహ్దీ అవతరించును. మంచు పర్వతములపై నుండి మోకాళ్లపై పాకుచు పోవలసి

వచ్చినను వెళ్ళుము. మీరు వెళ్లి మహ్దీకు నా సలాం అందించుము. అతని బైఅత్ చేయుము. ఎందకునగా ఆ మహ్దీ అల్లాహ్ ప్రతినిధి అగును.”

(సునన్ ఇబ్నె మాజ సంపుటి 2 జహూరె మహ్దీ ప్రస్తావన, బదర్ వారపత్రిక 23.4.1987)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాం ఇమామ్ మహ్దీకి అందించాలని ముస్లిం పెద్దలు ఆశించేవారు. 13వ శతాబ్ది సంస్కర్త హజ్రత్ సయ్యద్ అహ్మద్ బరేల్వీ రహ్మహుల్లాహ్ ఆస్థాన కవి హజ్రత్ ముయిన్ ఢిల్లీ వాసులు తమ హృదయపూర్వక కోరికను ఎంతో ఆసక్తికర రీతిలో తమ పద్యములో ఇట్లు వ్యక్తపరచిరి.

زمانہ مہدیء موعود کا پایا اگر مؤمن     توسب سے پہلے تو کہیو سلام پاک حضرت کا

(చౌద్వీం సదీ హిజ్రీకి ఘైర్ మామూలీ అహ్మియ్యత్: రచన మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారు పుట 44)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ మహ్దీతో ఒక వైపు ఎంతో ఆప్యాయత యుండగా మరో వైపు విధేయతార్హుడైన తమ యజమాని హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాంనకు కూడ ఎంతో అభిమానముండెను. వారిట్లనిరి.

يَاحِبِّ اِنَّكَ قَدْ دَخَلْتَ مَحَبَّةً     فِيْ مُهْجَتِيْ وَمَدَارِكِيْ وَجَنَانِيْ

ఓ నా యజమాని! ప్రేమతో నా ప్రాణము, నా ఆలోచనలు, నా హృదయములో నీవు ప్రవేశించితివి.

مِنْ ذِكْرِ وَجْهِكَ يَا حَدِيْقَةَ بَهْجَتِيْ     لَمْ أَخْلُ فِيْ لَحْظٍ وَّلَا فِيْ اٰنِ

నా ఆనందపు తోట! నీ ముఖ స్మరణతో నేను ఒక్క క్షణం, ఒక్క ఘడియ

కూడ దూరము కాలేను.

جِسۡمِیۡ یَطِیۡرُ اِلَیۡكَ مِنۡ شَوۡقٍ عَلَا    یَالَیۡتَ کَانَتۡ قُوَّةُ الطَّیَرَانِ

అధిక సంతోషముతో నా శరీరము నీ వైపు ఎగరదలచినది. ఎగిరే శక్తి నాకున్నచో ఎంత బాగుండును.

جان و دلم فدائے محمدؐ است    خاکم نثار کوچۂ آلِ محمدؐ است

నా ప్రాణము, హృదయము ముహమ్మద్ అందముపై త్యాగమయ్యెను. నా మట్టి (శరీరము) ముహమ్మద్ సల్లం వీధిపై త్యాగమయ్యెను.

دیدم بعین قلب و شنیدم بگوش ہوش    درہرمکاں نوائے جمالِ محمدؐ است

ప్రతి చోట ముహమ్మద్ సల్లం అందపు చర్చ యున్నట్లు నేను నా కనులతో చూసినాను, నా చెవులతో విన్నాను.

بعد از خدا بعشقِ محمدؐ مخمرم    گر کفر ایں بود بخدا سخت کافرم

దేవుని తరువాత నేను ముహమ్మద్ ప్రేమలో లీనమైనాను. అల్లాహ్ సాక్ష్యముగా! ఇది అవిశ్వాసమైనచో నేను అతి పెద్ద అవిశ్వాసున్ని.

وہ پیشوا ہمارا جس سے ہے نور سارا    نام اُس کا ہے محمدؐ دلبر مرا یہی ہے

వారే మా మార్గదర్శి, కాంతియంతయు అతనితోనే. వారి పేరు ముహమ్మద్ (సల్లం) నా హృదయమంతా వారే యున్నారు.

اُس نور پر فدا ہوں اُس کا ہی مَیں ہوا ہوں    وہ ہے مَیں چیز کیا ہوں بس فیصلہ یہی ہے

ఆ కాంతిపై నేను అంకితమైతిని, నేను అతని వానినే. వారే గొప్ప, నా స్థితి శూన్యం.

دلبرا مجھ کو قسم ہے تری یکتائی کی    آپ کو تیری محبّت میں بھلایا ہم نے

నీవు సాటి లేని వాడవు! నా హృదయము నిండా నీవే యున్నావు. నీ ప్రేమలో నా ఉనికిని మరచిపోయినాము.

بخدا دل سے مرے مر گئے سب غیروں کے نقش　　　جب سے دل میں یہ ترا نقش ہے جمایا ہم نے

అల్లాహ్ సాక్ష్యముగా! నీ చిత్రమును మేము హృదయములో వేసినప్పటి నుండి ఇతరుల చిత్రములు నా హృదయము నుండి అంతమైనవి.

دیکھ سکتا ہی نہیں مَیں ضعفِ دینِ مصطفیٰ ﷺ　　　مجھ کو کر اے میرے سلطان کامیاب و کامران

ముహమ్మద్ ముస్తఫా సల్లం ధర్మమును దీన స్థితిలో నేను చూడలేను. ఓ నా అల్లాహ్ నన్ను విజయవంతునిగా, సఫలీకృతునిగా చేయుము.

يَا رَبِّ صَلِّ عَلٰى نَبِيِّكَ دَائِمًا　　　فِيْ هٰذِهِ الدُّنْيَا وَبَعْثٍ ثَانٍ

ఓ నా పోషకుడా! నీ ప్రవక్తను నీవు సదా అనుగ్రహించుము. ఈ లోకములో కూడ, పరలోకములో కూడ.

ఓ ప్రియమైన సోదరులారా! ప్రవక్తలో లీనమైన ఈ వ్యక్తి ద్వారా అల్లాహ్ తఆలా తరపున అవతరించిన వ్యక్తి హృదయపూర్వక పిలుపును ఈ కాలములో ప్రపంచము వినెను. అది సృష్టిని తన సృష్టికర్త, యజమాని వైపు పిలుచును. వారిట్లు తెలిపిరి.

"సర్వ శక్తిమంతుడైన ఒక దేవుడు యున్నాడని తెలియని వ్యక్తి ఎంతో దురదృష్టవంతుడు. మన స్వర్గము మన దేవుడు. మన గొప్ప అభిరుచులు మన దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూసినాము. ప్రతి అందము అతనిలో పొందినాము. ప్రాణమిచ్చినచో లభించునను ఈ నిధి తీసుకోదగినది. ఉనికిని మొత్తం సమర్పించినచో లభించునను ఈ వజ్రము కొనదగినది. ఓ దూరమున్న వ్యక్తులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. అది మీ దాహమును తీర్చును. మిమ్ములను రక్షించు జీవిత చెలిమ ఇది. నేనేమి చేయగలను, ఈ శుభవార్తను ఏ విధముగా హృదయములలో నాటగలను. మీకొక దేవుడు యున్నాడని

ప్రజలు వినుటకు నేను ఏ డప్పుతో వీధులలో సాటింపు చేయుదును. వినేందుకు ప్రజల చెవులు తెరుచుకొనుటకు నేను ఏ మందుతో చికిత్స చేయుదును.” (కష్తి నూహ్)

విశ్వాసము తోక చుక్క వరకు చేరినను ఆ వాగ్దత్త అక్కడి నుండి దానిని తీసుకొత్తురని పవిత్ర హదీస్‌లో ప్రశంసించబడిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ వీరే. ప్రస్తుత కఠిన కాలములో ప్రపంచము కొరకు శాంతి ప్రదాతగా వచ్చిన వారు వీరే. సూర్య, చంద్ర గ్రహణము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా గొప్ప భవిష్యవాణి వీరి పట్ల అద్భుతంగా పూర్తి అయినది. వీరికే సయ్యిద్నా, మౌలానా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్ర సలాం అందించిరి.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రమాణపూర్వక ప్రకటనలు

ఈ విషయము గురించి సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రమాణపూర్వక ప్రకటనలను చివరలో ప్రవేశపెట్టెదను. వారిట్లనిరి.

“నా కాలములోనే రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించెను. సరియైన హదీసులు, పవిత్ర ఖుర్‌ఆన్, గత పుస్తకముల ఆధారముగా నా కాలములోనే దేశములో మహమ్మారి వ్యాపించెను. నా కాలములోనే క్రొత్త వాహనము రైలు జారీ అయినది. నా కాలములోనే భవిష్యవాణీల ప్రకారము భయంకర భూకంపములు సంభవించినవి. కనుక నన్ను తిరస్కరించుటలో తొందరపాటుకు సాహసించకూడదని ధర్మబద్ధత కోరడం లేదా!

చూడండి! నా సత్యమునకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి, అగుచున్నవి, భవిష్యత్తులో కూడ అగునని నేను దైవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. ఇదొక మానవుని ప్రణాళిక అయినచో ఇంతగా అతని సహాయ, సహాకారము లభించేది కాదు." (హఖీఖతుల్ వహీ : పుట 45)

మరొక సందర్భమున ఇట్లనిరి.

"నేను అల్లాహ్ తాలా సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను మసీహ్ మౌవూద్‌ను. ప్రవక్తలు వాగ్దానము చేసినవాడను నేనే. నా గురించి, నా కాలము గురించి తౌరాత్, ఇంజీల్, పవిత్ర ఖుర్‌ఆన్‌లో వార్త గలదు. అనగా అప్పుడు ఆకాశమున సూర్య, చంద్ర గ్రహణము సంభవించును. భూమిపై ఘోర మహమ్మారి వ్యాపించును" (దాఫివుల్ బలా : పుట 18)

ఇంకను వారిట్లనిరి. "ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ దేవుని సాక్ష్యముగా చెప్పుచున్నాను. అతడే నా సత్యమునకు ఆకాశమున ఈ సంకేతమును బహిర్గతపరచెను. మౌల్వీలు నా పేరు మోసకారి, అసత్యుడు, అవిశ్వాసి, అతి అవిశ్వాసి అని పెట్టినప్పుడు బహిర్గతపరచెను. నేటికి 20 సం॥ల క్రితం బరాహీనె అహ్మదియ్యలో వాగ్దానము చేయబడినదే ఈ సంకేతము. అదిట్లు గలదు.

قُل عندی شهادة من الله فهل انتم مؤمنون
قُل عندی شهادة من الله فهل انتم مُّسلمون

అనగా వారికిట్లు చెప్పుము. నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మరల వారికి చెప్పుము నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మీరు దానిని స్వీకరింతురా లేదా ? గుర్తుంచుకొనుము! నన్ను బలపరచుటకు అల్లాహ్ తఆలా తరపున అనేక సాక్ష్యములు గలవు. వంద కంటే ఎక్కువ

భవిష్యవాణీలు యున్నవి. అవి పూర్తి అయినవి. వీటికి లక్షలాది సాక్షులు యున్నారు. కాని ఈ దైవవాణిలో ప్రత్యేకించుట కొరకే ప్రస్తావన గలదు. అనగా ఆదమ్ నుండి ఇప్పటి వరకు ఎవరికి ఇవ్వబడని సంకేతము నాకివ్వబడినది. ఈ సంకేతము నన్ను బలపరచుటకు అని నేను ఖానా కాబాలో నిలబడి ప్రమాణము చేయగలను."

(తుహ్ఫ గోల్డవియా పుట 53,54)

వారు తమ పద్యములో ఇట్లనిరి.

ایسا گماں کہ مہدی خونی بھی آئے گا      اورکافروں کے قتل سے دیں کو بڑھائے گا

రక్త పిశాచి అయిన మహ్దీ వచ్చి అవిశ్వాసులను హతమార్చి ధర్మమును పెంచునను ఆలోచన.

اے غافلو یہ باتیں سراسر دروغ ہیں      بہتان ہے بے ثبوت ہے اور بے فروغ ہیں

ఓ అవివేకులారా! ఈ విషయములు నిందలే. నిరాధారమైన, నిరుపయోగమైన ఆరోపణలే.

یاروجومرد آنے کو تھاوہ تو آچکا      یہ راز تم کو شمس و قمر بھی بتا چکا

అవతరించే పురుషుడు అవతరించెను, ఈ రహస్యము మీకు సూర్య, చంద్రుడు కూడ చెప్పెను.

వారీ విధముగాను అభిప్రాయపడిరి.

پھر میرے بعد اوروں کا ہے انتظارکیا      توبہ کرو کہ جینے کا ہے اعتبار کیا

నా తరువాత ఎవరి కొరకు నిరీక్షించుచున్నారు. బ్రతికే నమ్మకమేమున్నది? పశ్చాత్తాప పడుము.

وَآخِرُ دَعْوٰنَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ اللّٰهم صلّ علی محمّد وآلِ محمّد

❖❖❖